# కర్నూలు | నంద్యాల

# వార్త

18 జనవరి , 2025 | శనివారం | పేజీలు 4


## శ్రీశైలంలో ముగిసిన సంక్రాంతి బ్రహ్మోత్సవాలు




**శ్రీశైలంప్రాజెక్టు, జనవరి17, ప్రభాతవార్త**

శ్రీశైలం మహాపుణ్యక్షేత్రంలో మకర సంక్రమణ పుణ్యకాలాన్ని పురస్కరించుకోని ఈ నెల 11 వ తేది నుండి నిర్వహించిన సంక్రాంతి బ్రహ్మోత్సవాలు 17వ తేది శనివారంనాటితో ముగిసాయి. ఈ ఉత్సవాల ముగింపులో భాగంగా ఉదయం శ్రీస్వామిఅమ్మవార్లకు విశేష పూజలు జరిపించబడ్డాయి. అశ్వవాహనంపై ఆదిదంపతులు:-ఈ బ్రహ్మోత్సవాలలో నిర్వహించబడే వాహనసేవలలో భాగంగా సాయంత్రం శ్రీస్వామి అమ్మవార్లకు అశ్వవాహనసేవ జరిపించబడింది. ఈ సేవలో శ్రీస్వామిఅమ్మవారి ఉత్సవమూర్తులను అశ్వవాహనం పై వేంచేబుచేయించి ప్రత్యేక పూజాదికాలు చేయబడ్డాయి. తరువాత ఆలయ ప్రాంగణంలో ప్రాకరోత్సవం నిర్వహించడం జరిగింది.

**పుష్పోత్సవం- శయనోత్సవవం:** ఈ బ్రహ్మోత్సవాలలో భాగంగా సాయంకాలం ఆలయప్రాంగణంలోని అక్కమహాదేవి అలంకార మండపం వద్ద శ్రీస్వామిఅమ్మవార్లకు పుష్పోత్సవం జరిపించబడింది. ఈ పుష్పోత్సవంలో ఆయా రకాల పూలను శ్రీస్వామిఅమ్మవార్లకు విశేషంగా అర్పించడం జరిగింది. అదే విధంగా 9రకాల ఫలాలు కూడా నివేదించబడ్డాయి. తరువాత శ్రీస్వామిఅమ్మవార్లకు ఏకాంతసేవ నిర్వహించి శయనోత్సవం జరిపించబడింది. ఈ శయనోత్సవానికిగాను ఆలయప్రాంగణంలోని స్వామివార్లశయన మందిరానికి విశేష పుష్పాలంకరణ చేయబడింది.

## రెండు రాష్ట్రాల సిఎంలు.. ప్రాజెక్టుల గురించి చర్చించాలి



**కర్నూలు విద్య, జనవరి 17, ప్రభాతవార్త:**

రెండు తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు కలిసి ముఖ్యమైన ప్రాజెక్టుల గురించి చర్చించాలని రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్ పేర్కొన్నారు. మాకు రావాల్సిన ఆస్తులు, భవనాలపై తెలంగాణ నాయకత్వం ముందుకు రావాలి. తెలంగాణ ఆర్థికంతా అభివృద్ధి చెందింది. ఐకానిక్ బ్రిడ్జి నిర్మాణం బదులుగా ఇరిగేషన్ ప్రాజెక్టుగా నిర్మాణం చేయాలని కేంద్రమంత్రి గట్కరిని కోరడం జరిగిందన్నారు. రాష్ట్రం సమైక్యంగా ఉండాలని పోరాడింది టీజీ వెంకటేష్, రాయలసీమ వాసులు అన్నారు. కొంత మంది కేంద్ర మంత్రులు తెలంగాణకు అనుకూలంగా వ్యవహారించారు. రోశయ్య ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు రాష్ట్ర విభజనకు ఒప్పుకోలేదు. మూడు నాలుగు సంవత్సరాల పాటు రాష్ట్ర విభజన జరగకుండా చూశాం. కర్నూలుకు హైకోర్టు బెంచ్ కావాలని పోరాడింది రాయలసీమ హక్కుల ఐక్యవేదిక అన్నారు. కొంత మంది న్యాయవాదులు రంగులు పూసుకొని మాట్లాడారు. అందుకే హైకోర్టు రాలేదు. చిరంజీవి బిజెపిలో వస్తునా న్నరన్న వార్తల్లో నిజం లేదు. చిరంజీవి, పవన్‌కళ్యాణ్, మోడీతో మంచి అనుబంధం ఉంది. అంతమాత్రాన పార్టీలో చేరతారని ఎలా చెపుతారన్నారు. కర్నూలులో పారిశ్రామిక విప్లవం వస్తుందని మంత్రి టీజీ భరత్ కృషితో ప్రాజెక్టులు రాబోతున్నాయన్నారు. ఏడు నెలల్లో పారిశ్రామిక వేత్తలకు భరోసా ఇచ్చారు. హంద్రీ నీవా ప్రాజెక్టు పనులు ఈప్రభుత్వం పూర్తి చేయాలని, కృష్ణబోర్డుకు బదులుగా కృష్ణా జలాలు మకు పూర్తిగా కేటాయించాలని టీజీ వెంకటేస్ పేర్కొన్నారు.

# కందుల కొనుగోళ్లు..ఇంకెప్పుడు

- క్వింటాల్‌కు రూ.7550ల మద్దతు ధర ప్రకటించి చేతులు దులుపుకున్న ప్రభుత్వం
- పొలాల్లో రాసులు పోసుకుని ఎదురు చూస్తున్న రైతులు
- పక్కనే ఉన్న కర్ణాటకలోని సిరిగుంప రాయచూర్‌కు వెళ్లి అమ్ముకుంటున్న రైతులు
- తరుగు పేరుతో కిలోన్నర ఎక్కువగా తీసుకుంటున్న దళారులు





**ప్రభుత్వం కందులు కొనుగోలు ప్రారంభించక పోవడంతో రైతులకు పడిగాపులు తప్పడంలేదు. ఈ ఏడాది పంట దిగుబడి బాగా ఉండడంతో పెట్టుబడి ఖర్చులుపోను లాభపడతామని రైతులు అనుకున్నారు. రైతుల డిమాండ్ మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఏపీ మార్క్‌ఫెడ్ ద్వారా కందుల కొనుగోళ్లు చేపడతామని రైతులు రైతు సేవా కేంద్రాల్లో పేర్లను రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని కందుల మద్దతు ధరను క్వింటాల్‌కు రూ.7,550లుగా గత డిసెంబర్ నెలలో ప్రకటించింది. అయితే మద్దతు ధర ప్రకటించి దాదాపు నెల రోజులు కావస్తున్నా కొనుగోలు కేంద్రాలను ప్రారంభించకపోవడంతో అనేక మంది రైతులు ఎన్నో వ్యయప్రయాసలకు ఓర్చి కర్ణాటక రాష్ట్రం చిరుగుంప, రాయచూర్ ప్రాంతాలకు తీసుకువెళ్లి వాటిని విక్రయిస్తున్నారు.అయితే..**

**ఆలూరు రూరల్, జనవరి17, ప్రభాతవార్త:**

అందరు రాయచూర్‌కు రైతులు వరుస పెడుతుండడంతో ఇది వరకు క్వింటాల్ రూ.6700 నుండి రూ.8900లు ధర పలికిన కందులు నేడు తేమ శాతం, ఇతరత్రా కారణాలతో అమాంతం ధర పడిపోగా రూ.6300 నుండి రూ.7300ల ధర మించడంలేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అయితే కందిబేడల ధరలు పైపైకి ఎగబాకుతుండడంతో ఈ ఏడాది రైతులు అధిక విస్తీర్ణంలో కందిపంటను సాగు చేశారు. కాగా గత ఏడాది ఖరీఫ్ పంట కాలంలో 5వేల హెక్టార్లలో కంది పంటను సాగు చేశారని ఈసారి 10వేల హెక్టార్లల్లో కందిపంటను సాగు చేశారని ఆలూరు వ్యవసాయాధికారి గౌడ్ తెలిపారు. అయితే ఈసారి ప్రధానంగా మొలగవెల్లి గ్రామంలో 1000 హెక్టార్లల్లో, హత్తిబెళగల్, హులేబీడు, పెద్దహో తూరు తదితర గ్రామాల్లో ప్రధానంగా ఈ పంటను సాగు చేశారు. అయితే ప్రకృతి అనుకూలించడంతో పంట ఏపుగా పెరిగి దిగుబడి కూడా ఎకరాకు 3 నుండి 5క్వింటాళ్ల వరకు వచ్చింది. అయితే బహిరంగ మార్కెట్‌లో కందుల ధర రూ.6700ల నుండి రూ.9000ల వరకు ధర ఉండడంతో ఎకరా పంట పెట్టుబడికి అయిన ఖర్చు దాదాపుగా రూ.15వేల నుండి రూ.20వేలు పోను ఎంతలేదన్న రూ.20వేలకు తక్కువ కాకుండా ఆదాయం వస్తుందని సంతోషపడ్డారు. పంటను కోసి నూర్పిడి చేసి కొంత మంది రైతులు ఇళ్లకు మరికొందరు పొలాల్లోనే, ఇంకొందరు ఇళ్లల్లోనే ఆరబెట్టుకున్నారు. ఈ క్రమం లోనే రాష్ట్ర ప్రభుత్వం మార్క్‌ఫెడ్ ద్వారా కందుల కొనుగోళ్ల చేపడతామని కందులకు మద్దతు ధర రూ.7550లుగా ప్రకటించి రైతు సేవా కేంద్రాల్లో రైతులు పేర్లను రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని గత డిసెంబర్ నెలలో..


• వివరాలు 2లో


## నందమూరి తారక రామారావు వర్ధంతి మీమీ పరిధిలో నిర్వహించుకోండి

**- టిడిపి జిల్లా అధ్యక్షుడు పి తిక్కారెడ్డి**

**కర్నూలు హాస్పిటల్, జనవరి 17, ప్రభాతవార్త:**

తెలుగు చలనచిత్ర నటులు, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి కీ.శే.నందమూరి తారక రామారావు 29వ వర్ధింతి కార్యక్రమాన్ని కర్నూలు జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో, మండలాలు, గ్రామాల్లో నిర్వహించుకోవాలని కర్నూలు పార్లమెంటు టిడిపి అధ్యక్షులు పాలకుర్తి తిక్కారెడ్డి టిడిపి మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, నియోజకవర్గ ఇంచార్జీలు రాష్ట్ర, జిల్లాస్థాయి పార్టీల్లో వివిధ హోదాల్లో కొనసాగుతున్న నాయకులకు, కార్యకర్తలకు అభిమానులకు విజ్ఞప్తి చేశారు. శుక్రవారం పత్రికల వారితో ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీని స్థాపించి 9 నెలల్లోని అధికారంలోకి తీసుకువచ్చి అట్టడుగు వర్గాలను రాజకీయంగా ప్రోత్సహించిన మహానీయుడు నందమూరి తారక రామారావు అని కొనియాడారు. 18వ తేదిన ఆయన వర్ధంతిని పురష్కరించుకొని అన్నదాన కార్య క్రమాలు, రక్తదాన శిబిరాలు, రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణి వంటి సామాజిక కార్యక్రమాలు చేపట్టాలని పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు అదేశమని ఆయన పేర్కొన్నారు. ఈకార్యక్రమాలు జిల్లా అంతటా భారీ ఎత్తున నిర్వహించాలని టిడిపి శ్రేణులకు, అభిమానులకు, నాయకులకు, కార్యకర్తలకు సూచించారు. యన్‌టిఆర్, ఎన్‌బికె ఫ్యాన్స్ కూడ ఈకార్యక్రమాల్లో పాల్గొని తమ ఐక్యతను చాటుకోవాలని విజ్ఞప్తి చేశారు.



## ప్రధాన నిందితుడు.. అరెస్ట్..!

- ఏ1 ముద్దాయి ఆముదాల భాస్కర్‌ను అరెస్టు చేసిన టూటౌన్ పోలీసులు
- ఇప్పటికే ఆరు మంది అరెస్ట్.. మరో నలుగరి కోసం గాలింపు
- వివరాలు వెల్లడించిన డీయస్పీ సోమన్న



**ఆదోనిటౌన్, జనవరి17, ప్రభాతవార్త;**

బతికున్న వ్యక్తి మరణించాడని నకిలీ డెత్ సర్టిఫికెట్, మరణించిన వ్యక్తి ఎగ్గటి ఈశ్వరప్ప తన తండ్రి అని నకిలీ ఫ్యామిలీ సర్టిఫికెట్‌తో అక్రమ భూమి రిజిస్ట్రేషన్ చేయించిన ప్రధాన నిందితుడు ఆముదాల భాస్కర్‌ను టూటౌన్ పోలీసులు అరెస్టు చేశారు. ఈ మేరకు ఏ1 నిందితుడు ఆముదాల భాస్కర్‌ను శుక్రవారం మీడియాకు చూపుతూ డీయస్పీ సోమన్న, సీఐ సూర్య మోహన్‌రావు వివరాలు వెల్లడించారు. గత నెల 31వ తేదీన బతికున్న ఎగ్గటి ఈశ్వరప్ప మరణించాడని నకిలీ డెత్, ఫ్యామిలీ సర్టిఫికెట్‌తో ఆముదాల భాస్కర్ తన వారసత్వం అని సృష్టించి, చాకలి ఈరన్నకు భూమిని రిజిస్ట్రేషన్ చేయించిన విషయం విధితమేనని చెప్పారు. ఈ వ్యవహారంపై పది మందిపై కేసు నమోదు చేశామని, ఇప్పటికే ఐదు మందిని అరెస్టు చేసి రిమాండ్‌కు పంపినట్లు చెప్పారు. 6వ ముద్దాయిగా ఉన్న ప్రధాన నిందితుడు ఆముదాల భాస్కర్‌ను అరెస్టు చేశామన్నారు. మరో నలుగురైన సబ్‌రిజిస్టర్ అజీమియా, రిజిస్ట్రేషన్ చేసుకున్న చాకలి ఈరన్న, మరో ఇద్దరు సాక్ష్యులను త్వరలోనే పట్టుకుంటామన్నారు. వారి కోసం గాలింపు చర్యలు చేపట్టామన్నారు. చాకలి ఈరన్నపై ఎమ్మిగనూరులో ఇలాంటి అక్రమ కేసులు నమోదై ఉన్నాయన్నారు. అదేవిధంగా అవుకులో సబ్ రిజిస్టర్ అజీమియా పై కేసు నమోదయ్యిందని చెప్పారు. ఇందులో భాగంగా ప్లాట్లు ఇస్తామని ఇద్దరు రైతులు అయ్యన్న, చిన్నప్పలతో ఒక్కొక్కరి తో రూ.10 లక్షలు చొప్పున రూ.20 లక్షలు తీసుకున్నారని చెప్పారు. మిగతా నలుగురు పట్టుబడితే ఈ అక్రమ రిజిస్ట్రేషన్ వెనక ఎవరున్నారన్నది తెలుస్తుందని తెలిపారు. అయితే గురువారం రోజున అక్రమ రిజిస్ట్రేషన్‌ను ఆముదాల భాస్కర్‌తో పోలీసుల సమక్షంలో రద్దు చేయించారు.

## కార్యకర్తలు..ఎవ్వరు..అధైర్య పడొద్దు..!

- కార్యకర్తల వెన్నంటే..ఉంటా..
- ఆలూరు ఎమ్మెల్యే బుసేని విరుపాక్షి



**ఆలూరు, జనవరి 17, ప్రభాతవార్త**

ఆలూరు నియోజకవర్గంలోని వైకాపా నాయకులు, కార్యకర్తలు.. ఎవ్వరు.. అధైర్య పడొద్దని ఆలూరు ఎమ్మెల్యే బుసేని విరుపాక్షి అన్నారు. శుక్రవారం పట్టణంలోని ఉమా ఫంక్షన్ హాలులో వైఎస్సార్‌సిపి కార్యకర్తల ఆత్మీయ సమావేశ కార్యక్రమానికి ఎమ్మెల్యే విరుపాక్షి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాబోయే రోజులు మనవేనని ప్రతిఒక్క కార్యకర్తను కంటికి రెప్పలా చూసుకుంటానని ఎవ్వరు కూడా అధైర్య పడవద్దని మీ అందరికి ఎల్లప్పుడు అండగా ఉంటానని హామీ ఇచ్చారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 8నెలలు గడుస్తున్నా ఎన్నికల ముందు రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన సూపర్‌సిక్స్ హామీలను ఏఒక్కటి కూడా నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. కేవలం ప్రతి నెల 1వ తేదీన పించన్ పంచి గొప్పలు చెప్పుకోవడం హాస్యాస్పదమన్నారు. తమ నాయకుడు వైసిపి అధినేత జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు రాష్ట్ర ప్రజలకు నవరత్నాలు పథకానికి శ్రీకారం చుట్టి అర్హులైన ప్రతిఒక్కరికి అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అర్హులైన ప్రతిఒక్కరికి గడప వద్దకే అందచేసిన ఏకైక ముఖ్యమంత్రి తమ నాయకుడు జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. 2027లో జమిలీ, 2029లో ఎన్నికలు జరిగినా తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అవుతారని ధీమా వ్యక్తం చేశారు. అంతకుముందు ఆలూరు ఆర్‌అండ్‌బి గెస్ట్‌హౌస్ నుండి నియోజకవర్గంలోని వైకాపా నాయకులు, కార్యకర్తలు పెద్దసంఖ్యలో తరలివచ్చి ఉమా పంక్షన్ హాలు వరకు భారీ ఊరేగింపుగా చేరుకున్నారు. అలాగే వైసిపి జిల్లా కార్యదర్శిగా మొలగవల్లి చిన్నఈరన్న, జిల్లా మహిళా అధ్యక్షురాలుగా శశికళ, ఆలూరు మండల కన్వినర్‌గా కురువ మల్లికార్జున, జిల్లా ఉపాధ్యక్షులుగా ఎస్‌కె గిరిలు ఎన్నికయ్యారు. వీరందరికి ఎమ్మెల్యే విరుపాక్షి పూల మాలలు, శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వైసిపి జిల్లా కార్యదర్శి మొలగవల్లి చిన్నఈరన్న, జిల్లా మహిళా అధ్యక్షురాలు శశికళ, ఆలూరు మండల కన్వినర్ కురువ మల్లికార్జున, జిల్లా ఉపాధ్యక్షులు ఎస్‌కె గిరిలు మాట్లాడుతూ తమపై ఎంతో నమ్మకం ఉంచి తమకు ఈ పదవులు కట్టబెట్టినందుకు మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి, ఆలూరు ఎమ్మెల్యే విరుపాక్షిలకు వారు కృతజ్ఞతలు తెలిపారు. తమ శక్తివంచన మేరకు ఆలూరు నియోజకవర్గంలో వైకాపా పార్టీని మరింత బలోపేతం చేసి రెండోసారి ఎమెమ్మెల్యేగా విరుపాక్షిని గెలిపించుకునేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈకార్యక్రమంలో ఆలూరు ఎంపిపి రంగమ్మ, జిల్లా వికలాంగుల అధ్యక్షులు మొలగవల్లి రామాంజనేయులు, ఆలూరు కోకన్వినర్ అరికెర వీరేష్, భాస్కర్ నాయుడు, పెట్రోల్‌బంకు కిషోర్, హొళగుంద కన్వినర్ షఫీవుల్లా, మొలగవల్లి మాజీ ఎంపిపి శ్రీరాములు, పెద్దహోతూరు దేవరాజు, షేక్షావలి, కొట్టాల లక్ష్మినారాయణ, జీరా గౌడప్ప, జంగాలి గజ్జలప్ప, మరకట్టు ఉచ్చీరప్ప, సర్పంచ్‌లు దేవిరెడ్డి, సుధాకర్‌రెడ్డి, తుంబళబీడు మల్లికార్జున, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘోర రోడ్డు.. ప్రమాదం..!

- : మళ్లీ .. అక్కడే .. అదే రహదారిలోనే ప్రమాదం ... ముగ్గురు దుర్మరణం
- : హడలెత్తిస్తున్న రోడ్డు ప్రమాదాలు.. రెప్పపాటులో కానరాని లోకాలకు ..!
- : రెండు వారాల్లో ఆరుగురు మృతి.. అంతా కోడుమూరు వాసులే..!!
- : ప్రమాదాలకు అడ్డగా మారిన ప్యాలకుర్తి రోడ్డు మార్గం
- : మృతుల కుటుంబాలను పరామర్శించిన టీడీపీ యువ నేత కోట్ల రాఘవేంద్రారెడ్డి
- : కోడుమూరు వైసీపీ నేత కోట్ల హర్షవర్ధన్‌రెడ్డి



**కోడుమూరు, జనవరి 17, ప్రభాతవార్త :**

మళ్లీ .. అక్కడే అదే ... రహదారిలోనే శుక్రవారం మధ్యాహ్నం జరిగిన రోడ్డు ప్రమాదంలో ముగ్గురు దుర్మరణం చెందారు. కోడుమూరు మండలం ప్యాలకుర్తి విద్యుత్ సబ్‌స్టేషన్ దగ్గర జరిగిన రోడ్డు ప్రమాదంలో కోడుమూరు పట్టణానికి చెందిన ముగ్గురు చేనేత కార్మికులుగా గుర్తింపు. వీరిలో చేనేత కార్మికుడు కోడుమూరు తెలుగుదేశం పార్టీకి చెందిన 16వ పంచాయతీ వార్డు సభ్యుడు మాదుగుండు సోమశేఖర్ (56), మరో ఇద్దరు చేనేత కార్మికులైనబండా శ్రీను (45), రాజోలి సాయి శ్రీను (38)లు అక్కడికక్కడే మృతి చెందారు. వివరాలు ఇలా ఉన్నాయి. మృతులంతా చేనేత వృత్తిపై జీవనం సాగిస్తూ వస్తున్నారు. వీరంతా ఉదయం వారు తయారు చేసిన చేనేత చీరలను విక్రయించడానికి వారికి చెందిన మారుతి ఐ20 ఎపి21బిఎఫ్ 2212 కారులో కర్నూలుకు వెళ్లారు. అక్కడ వారి పనులను ముగించుకొని తిరిగి స్వంత ఊరైన కోడుమూరుకు వస్తుండగా ప్యాలకుర్తి సమీపాన ఎదురుగా వస్తున్న ఎపి21టిఎఫ్ 2541 అనే డిసిఎం లారీ వేగంగా వస్తూ కారును ఢీకొనడంతో కారులో ప్రయాణం చేస్తున్న ముగ్గురు చేనేత కార్మికులు అక్కడికక్కడే మృతి చెందారు. వీరంతా మరో ఐదు నిమిషాల్లో ఇంటికి వస్తున్నామని వారి బంధువులకు సెల్ ఫోన్‌లో సమచారం ఇచ్చిన ఆ క్షణంలోనే వారిని మృత్యువు వెంటాడి వారి ప్రాణాలు గాలిలో కలిసి పోయ్యాయి. వారి కోసం ఎదురు చూసిన వారి కుటుంబాలకు ఆ వెంటనే మృత్యువార్త చెవిలో పడడంతో నివ్వర పోయినా మృతుల కుటుంబాలంతా సంఘటనా స్థలానికి చేరుకొని ప్రమాద సంఘటన దగ్గర రోడ్డుపై చెల్లాచెదురైన వారిని చూస్తూ గుండెలు పగిలేలా రోదించారు. మృతులంతా మద్య వయస్సు ల్లో వున్న వారంతా రోడ్డు ప్రమాదం వల్ల మృతి చెందడంతో బంధువుల ఆర్తనాదాలు ప్రతి ఒక్కరిని కదిలించి వేశాయి. అలాగే మళ్లీ కోడుమూరు దగ్గరలోనే జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన వారంతా ఇక్కడి వారే అని తెలియడంతో వారిని చూసేందుకు స్థానిక ప్రజలు భారీగా ప్రమాద సంఘటనకు తరలివచ్చారు. రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన మాదుగుండు సోమశేఖర్‌కు భార్య విజ యలక్ష్మీ, ఇద్దరు కూతుర్లు ఉన్నారు. అలాగే బండా శ్రీనుకు భార్య లత, ఇద్దురు కుమారులు, రాజోలీ సాయిశ్రీ నుకు భార్య రాని, ఇద్దరు కుమారులు ఉన్నారు. ఈ రోడ్డు ప్రమాద సంఘ టన విషయం తెలిసిన వెంటనే కోడుమూరు సి.ఐ తబ్రేజ్, ఎస్.ఐ శ్రీనివాసులు హుటా హుటిన సంఘటనా స్థలానికి చేరుకొని పరిస్థితిని సమీక్షించారు. అనంతరం ప్రమాదంలో మృతి చెందిన వారిని పోస్టు మార్టం నిమ్మిత్తం కోడుమూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అనంతరం పోలీసులు కేసు నమోదు చేసుకొని ధర్యాప్తు చేస్తున్నారు.





**మృతుల కుటుంబాలకు సంతాపం తెల్పిన నేతలు :** రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన చేనేత కుటుంబాలను సాయంత్రం తెలుగుదేశం యువనేత కోట్ల రాఘవేంద్రారెడ్డి, కోడుమూరు వైసీపీ సమన్వయకర్త కోట్ల హర్షవర్ధన్‌రెడ్డి, కోడుమూరు జడ్పీటీసీ సభ్యులు బి.రఘునాథ్‌రెడ్డి, వేంద్రారెడ్డి, రాష్ట్ర తెలుగుదేశం మహిళా నాయకు రాలు, మాజీ సర్పంచ్ సి.బి లతలు సంతాపం వ్యక్తం చేసి వారిని పరామర్శించారు. ప్రమాదంలో ప్రాణాలు కొల్పోయిన కుటుంబాలకు అండగా ఉంటామన్నారు.



## మహాశివరాత్రి ఏర్పాట్లపై.. సమీక్షా సమావేశం



**శ్రీశైలంప్రాజెక్టు, జనవరి17, ప్రభాతవార్త**

శ్రీశైలం మహాపుణ్యక్షేత్రంలో ఫిబ్రవరి 19 నుండి మార్చి01 వరకు జరుగనున్న మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా శనివారంనాడు ఆలయ కార్యనిర్వహణాధికారి ఎం.శ్రీనివాసరావు ఆధ్యక్షతన పరిపాలన భవన సమావేశ మందిరంలో దేవస్థానం యూనిట్ అధికారులు, ఇంజనీరింగ్ అధికారులు, పర్యవేక్షకులు మరియు వైధికకమిటితో సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఈఓ ఎం.శ్రీనివాస రావు మాట్లాడుతూ సంక్రాంతి బ్రహ్మోత్సవాలు విజయవంతంగా నిర్వహించడంపట్ల సిబ్బందికి దన్యవాదములు తెలపారు. అదే విధంగా మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు జిల్లా యంత్రాంగ సహాయ సహకారాలతో బ్రహ్మోత్సవాలను సమర్ధవంతంగా నిర్వహించేందుకు సిబ్బంది అందరు కృషి చేయాలని సూచించారు. ప్రతి ఉధ్యోగి కూడా భక్తుల సౌకర్యాల పట్ల పూర్తి శ్రద్ధవహించాలని అన్నారు. అన్ని విబాగాలు కూడా సమిష్టిగా సమన్వయంతో ఉత్సవ నిర్వహణలో విధులను నిర్వర్తించాలని చెప్పారు. ఆయా కైంకర్యాలన్ని ఎలాంటి లోటు లేకుండా సంప్రదాయబద్ధంగా జరిపించాలన్నారు. ఈ విషయంపై ప్రత్యేక శ్రద్ద కనబరచాలని ఆలయ విబాగానికి సూచించారు. పాదయాత్రతో వచ్చే భక్తుల సౌకర్యార్ధం నాగులూటి, పెద్దచెరువు, బీమునికోలను, కైలాసద్వారం, సాక్షిగణపతి, మొదలైన చోట్ల చేయవలసిన ఏర్పాట్ల ప్రత్యేక శ్రద్ద కనబర్చాలన్నారు. ఈక్రమంలోనే క్షేత్రంలో క్యూలైన్ల ఏర్పాటు, మంచీనిటి కోళాయిలు, అన్నప్రసాద వితరణ, పారిశుద్ధ్య నిర్వహణా, పార్కింగ్ ఏర్పాట్లు, తదితర అంశాలపై క్షేత్రస్థాయిలో సమీక్షించారు. ఈ సమావేశంలో డిఈఓ ఆర్.రమణమ్మ, స్వామివార్ల ప్రదానార్చకులు వీరయ్యస్వామి, అమ్మవారి ఆలయ ప్రదానార్చకులు ఎం.ఉమానాగేవ్వరశాస్త్రి, ఆధ్యాపక ఎం.పూర్ణనంద ఆరాధ్యులు, ఈఈ ఎం.నరసింహరెడ్డి, సహాయ కార్యనిర్వహాణాధికారులు, పర్యవేక్షకులు, సహాయ ఇంజనీర్లు సంబందిత సిబ్బంది పాల్గొన్నారు.

## బైక్ ప్రమాదంలో జనసేన కార్యకర్త మృతి



**ఆళ్లగడ్డ, జనవరి 17, ప్రభాతవార్త:**

దొర్నిపాడు మండలం డబ్ల్యుగోవిందిన్నె గ్రామానికి చెందిన జనసేన పార్టీ కార్యకర్త జమ్మి చిట్టి బాబు గురువారం సాయంత్రం బైక్‌పై వెళ్తు ప్రమాదవశాత్తు కిందపడి మృతిచెందాడు. శుక్రవారం మృతుని బంధువులతో ప్రమాద సమాచారాన్ని తెలుసుకున్న ఆళ్లగడ్డ జనసేన పార్టీ తాలూక ఇంచార్జీ ఇరిగేల రాంపుల్లారెడ్డి, ఇరిగేల సూర్యనారాయణరెడ్డిలు జనసేన పార్టీ సభ్యత్వం కలిగిన చిట్టిబాబు మృతిపట్ల సంతాపం తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ జనసేన పార్టీ తరుపున మృతుని కుటుంబాన్ని అన్నివిధాల అదుకుంటామని హామి ఇచ్చారు.

# తరతరాలకు చెరగని కీర్తి..
## సామాజిక సేవా స్ఫూర్తి..ఎన్‌టిఆర్..

:-నేడు నందమూరి తారక రామారావు 29వ వర్ధంతి..



**కోసిగి, జనవరి 17, ప్రభాతవార్త:** "అనుభవించని రాజసం లేదు.. రాజీ పడని వ్యక్తిత్వం.. అందుకోని సన్మానం లేదు.. తరతరాలకు చెరగని కీర్తి సంపన్నుడుగా వెలిగిన ఎన్‌టిఆర్ తెలుగు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచి ఉంటాడు.. నందమూరి తారక రామారావు అంటే తెలియని వారు ఉండరు.. ఆయన జీవితం తెరిచిన పుస్తకం..ఆయన రాముడు, కృష్ణుడు పాత్రలలో పోషించిన దేవుళ్లు ఇలా ఉంటారని ఆ పాత్రల ద్వారా ప్రజలకుతెలియ జేసిన మహానుభావుడు..అటు సినిమా, ఇటు రాజకీయ రంగంలో ఓ సార్వభౌముడిగా జీవించి తెలుగుకు వెలుగు తెచ్చిన ధాన్వికుడు నందమూరి తారక రామరావు 1996 జనవరి 18వ తేదీన తన విశ్వరూపాన్ని చాలించాడు"..నేడు ఆయన 29వ వర్ధంతి..కృష్ణ జిల్లాలో ఓ సామాన్య రైతు కుటుంబంలో జన్మించిన రామారావు తాను చేస్తున్న ఉద్యోగానికి రాజీనామా చేసి తాను ఇష్టపడిన సినిమా రంగంలో చేరి మహోన్నత నటుడుగా ఎదిగి దర్శకుడై, నిర్మాతగా, ఎగ్జిబ్యూటర్‌గా, స్టూడియో యజమానిగా, ముఖ్యంగా సినిమా రంగంలో స్క్రిప్ట్ రచయితగా మారి, అంతకన్న ముఖ్యంగా రాజకీయ పార్టీ అధినేతై, పరిపాలనా దక్షుడై, ప్రతిపక్ష నాయకుడై, తెలుగు ప్రేక్షకుల ప్రజల ఆదరాభిమానాలు చూరగొన్న కారణ జన్ముడు నందమూరి తారక రామారావు.. 1949లో మనదేశం చిత్రంలో పోలీసు ఆఫీసర్‌గా చిన్న పాత్రతో సినిమా రంగంలో ప్రవేశించారు.. ఈ చిత్రానికి దర్శకుడు ఎల్‌వి.ప్రసాద్, తర్వాత ఎన్నో సాంఘీక చిత్రాలలో నటించిన రామారావు విజయ వారి ప్రతిష్టాత్మకమైన మాయాబజార్ చిత్రంలో శ్రీకృష్ణుడిగా నటించి సాక్షాత్ శ్రీకృష్ణుడుగా ప్రజల హృదయాలలో ముద్ర వేసుకున్నాడు.. అది మొదలుకుని శ్రీకృష్ణార్జునయుద్ధం, శ్రీకృష్ణపాండవీయం, శ్రీకృష్ణసత్య, మొదలైన ఎన్నో చిత్రాలలో శ్రీకృష్ణుని పాత్రను అద్వితీయంగా పోషించి కలియుగ శ్రీకృష ్ణుడిగా స్థానం సంపాదించుకున్నారు.. అలాగే రాముడిగా లవకుశ, ఆయన నటన కౌశాల్యానికి నిలువటద్దం.. లవకుశలో ఆయన ప్రదర్శించిన హావాభావాలు, డైలాగులు, భావా ప్రకటన నభూతో నభవిష్యత్.. అంతేకాక భీష్మలో భీష్ముడుగా, దానవీరశూరకర్ణ చిత్రంలో ఐదు పాత్రలలో నటించి దుర్యోధనుడిగా ప్రేక్షకుల్ని మైమరించారు..ఇక సాంఘీక చిత్రాలు రక్తసంబంధం, రాముడుభీముడు, రాము, దాగుడుమూతలు, గుండమ్మకథ, జస్టీస్‌చౌదరి, కొండవీటి సింహం, బొబ్బిలిపులి లాంటి చిత్రాలలో అమోఘమైన నటన ప్రదర్శించి జాతీయ స్థాయిలో ఉత్తమ అవార్డును కైవసం చేసుకున్నారు.. మద్రాసు నుండి హైదరాబాద్‌కు మకాం మార్చి రామకృష్ణ సూడియో నిర్మించి ఎన్నో సినిమాలను నిర్మించారు.. ఇక 1982లో తెలుగుదేశం పార్టీని స్థాపించి తన చైతన్య రథంతో రాష్ట్ర మంతటా తిరిగారు.. ప్రజలను సమస్యల పట్ల ప్రభావితం చేసి కేవలం 9 నెలల్లో అనగా 1983 జనవరిలో జరిగిన రాష్ట్ర ఎన్నికల్లో 200 సీట్లు అఖండ మెజార్టీతో ప్రభుత్వాన్ని ఎర్పాటు చేసి ఓ అనుభవజ్ఞుడైన రాజకీయ దురంధరుడిగా కొత్త జీవితాన్ని ప్రారంభించారు.. క్రమశిక్షణ, ఆత్మగౌరవం,పేదల సంరక్షణ అనే మాటలంటే అమితంగా ఇష్టపడే రామారావు అనేక పథకాలను రూపొందించారు.. కొన్నింటిని సంస్కరించారు కూడా.. రెండు రూపాయల కిలో బియ్యం దగ్గర్నుంచి ఆడపడుచులకు ఆస్థిలో హక్కు వరకు ఎన్నో పథకాలకు ఆయను రూపకర్థ.. 1984లో ఇందిరాగాంధీ హత్యానంతరం జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో లోక్‌సభలో తెలుగుదేశం ప్రధాన ప్రతిపక్షంగా బాధ్యతలు నిర్వహించింది.. 1989 ఎన్నికల్లో పరాజయం కాగా, తిరిగి 1994లో 216 అసెంబ్లీ సీట్లతో గెలుపొంది తెలుగుదేశంను తిరిగి అధికారంలోకి తీసుకొచ్చిన ఘనత రామారావుదే.. ఆయన ఆలోచన ఎప్పుడూ సంక్షేమ కార్యక్రమాల మీదే.. అందుకే ప్రజలను దేవుళ్లుగా, సమాజమే దేవాలయంగా భావిస్తూ వచ్చారు.. రామారావు ముఖ్యమంత్రి అయిన తరువాత సైతం నటన పట్ల ఆయనకున్న అభిమానంతో రాజర్షి విశ్వమిత్ర సినిమాలో నటించారు.. తెలుగు సంప్రదాయం విలువల పట్ల తెలుగు భాషా సంస్కృతి పట్ల క్రమశిక్షణ,, సమయపాలనపట్ల నిక్కచ్చిగా వ్యవహరించడం ఎన్టీయార్‌లోని గొప్పతనం.. కష్టపడే తత్వం, రాజీపడని మనస్తత్వం ఆయనది.. 1968లోనే భారత ప్రభుత్వం పద్మశ్రీని అందజేసి గౌరవించింది.. ఆయన సంస్కరించిన పాలననే దివంగత ముఖ్యమంత్రి రాజశేఖర్‌రెడ్డి అవలంబించి రాష్ట్ర ప్రజల చేత మన్ననలు పొందాడు..ఏది ఏమైనా అలాంటి మహానీయుడిని సంస్కరించుకోవడం తెలుగు ప్రజల కర్తవ్యం..ముఖ్యంగా ఆయన మరణించి 29 ఏళ్లు అవుతున్నా తెలుగుప్రజలు రామారావుని గుర్తించు కోవడం తెలుగు సంప్రదాయం.

**ఉమ్మడి రాష్ట్రానికి 10వ ముఖ్యమంత్రిగా:-** 1982 మార్చి రెండో తేదిన తెలుగుదేశం పార్టీని స్థాపించి తొమ్మిది నెలల్లోనే ఏపిలో కాంగ్రెస్ పార్టీ ఏకఛత్రాధిపత్యానికి తెర దించుతూ అధికారాన్ని కైవసం చేసుకున్నారు.. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి పదో ముఖ్యమంత్రిగా చరిత్ర పుటల్లో నిలిచిపోయారు.. 1983 శాసనసభ ఎన్నికల్లో అపూర్వ విజయం అతని రాజకీయ జీవితంలో అత్యున్నత ఘట్టం.. మహిళలకు ఆస్తిలో సమాన వాటా ఉండాలని చట్టం తెచ్చిన ఘనత కూడా రామారావుదే.. బలహీన వర్గాకు లక్షలాదిగా ఇండ్లను కట్టించిన మహానుభావుడు.. తెలుగుగంగ ప్రాజెక్టులో పట్టుబట్టిరాయలసీమ అంశాన్ని చేర్చిన ఘనత కూడా ఎన్టీయార్‌దే..

## కందుల కొనుగోళ్లు..ఇంకెప్పుడు

(మొదటి పేజీ తరువాయి ) :

సూచించడంతో రైతులు సంతోషపడ్డారు. అయితే నేటి వరకు కూడా కొనుగోలు కేంద్రాలు ప్రారంభించకపోవడంతో మంచి ధర పలకడంతో కర్ణాటక రాష్ట్రం రాయచూర్, సిరిగుంపలకు వెళ్లి అక్కడ తేమ శాతం, నాణ్యతను బట్టి క్వింటాల్‌కు రూ.6700ల నుండి రూ.9000లకు విక్రయిస్తున్నారు. దీంతో రైతులందరూ అక్కడికి క్యూ కడుతుండడంతో ధర అమాంతం పడిపోయింది. దీన్ని అదునుగా భావించి కొంత మంది దళారులు హత్తిబెళగల్, మొలగవెల్లి, హుళేబీడు తదితర గ్రామీణ ప్రాంతాల్లోని పొల్లాలోకి వెళ్లి రైతుల వద్ద నుండి క్వింటాల్‌కు కిలోన్నర తరుగు కింద అధికంగా తీసుకుంటూ రైతులను నట్టేట ముంచుతున్నారు. అలాగే గతంలో రూ.5500 ధర పలికిన సీడ్ జొన్నలు ఈసారి దళారులు సిండికేట్‌గా ఏర్పడి రూ.3100 నుండి రూ.3200లకు కొనుగోలు చేసి ఇతర ప్రాంతాల్లో అధిక ధరలకు విక్రయించుకుని సొమ్ము చేసుకుంటున్నారు. అయితే కొంత మంది దళారులు రైతుల నుంచి పంట కొనుగోలు చేసి పంట అమ్మిన తరువాత సొమ్ము చెల్లిస్తుండడంతో రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు.

## బేతపల్లిలో డ్రైడే ఫ్రైడే

**దేవనకొండ,జనవరి 17,ప్రభాతవార్త:** మండల పరిధిలోని బేతపల్లి గ్రామంలో మలేరియా సబ్‌యూనిట్ అధికారి సాయిబాబా,సూపర్‌వైజర్ రంగస్వామిల ఆద్వర్యంలో డ్రైడే ఫ్రైడే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ గ్రామంలో నీరు నిల్వ ఉన్న ప్రాంతాలను గుర్తించి వాటిలో ఉన్న లార్వాను నిర్మూలించడంతో పాటు దోమల వల్ల కలుగు వ్యాధుల గురించి ప్రజలకు అవగాహన కల్పించామన్నారు. ఈ నెల 20వ తేదీ నుంచి కుష్టువ్యాధి సర్వే సందర్బంగా ప్రజలకు అవగాహన కల్పిస్తూ కుష్టివ్యాధికి ప్రభుత్వం ఉచితంగా మందులు పంపిణీ చేస్తుందని ఎవరు కూడా అధైర్య పడవలసిన అవసరం లేదని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం రాధాభాయి,ఆశా పాల్గొన్నారు.

## హైకోర్టు ఆదేశాలు ఇచ్చినా అధికారులు పట్టించుకోవడం లేదు

- తన భూమిని తనకు సాగు హక్కు కల్పించాలలని రైతు ఆవేదన
- అధికార పార్టీ నాయకులకు తలొగ్గిన అధికారులు
- హైకోర్టు ఆదేశాలను భేఖాతర్ చేసిన అధికారులు



**హోలహర్వి, జనవరి17, ప్రభాతవార్త;** భూ సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కార వేదిక, రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తోంది. అయినా గ్రామీణ ప్రాంతాల్లో భూ సమస్యలు పరిష్కారంకాక రైతులు తహసీల్దార్ కార్యాలయం చుట్టూ, కలెక్టర్ కార్యాలయం చుట్టూ, కోర్టుల చుట్టూ తిరుగుతున్నా తమ భూ సమస్యలు పరిష్కారంకావడం లేదని రైతులు ఆవేదన చెందుతున్నారు. వివరాల్లోకి వెళితే.... మండలంలోని శ్రీధర్‌హాల్ గ్రామంలో లాలుస్వామి అనే రైతుకు సర్వేనంబర్ 58/ఏలో 7 ఎకరాల భూమి ఉంది. ఆ భూమి తన వారసత్వం కింద వచ్చిందని ఆయన తెలిపారు. దాదాపు 50 సంవత్సరాల క్రితం తమ పెద్దలు కొనుగోలు చేశారన్నారు. అయితే ప్రస్తుతం ఆ భూమిపై అధికార పార్టీ నాయకులు కన్నేసి, ఈ భూమి ఇనామ్ భూమి అని చెప్పి దౌర్జన్యంగా ఆక్రమించుకున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తన భూమిని తనకు ఇప్పించాలని పలుమార్లు తహసీల్దార్‌కు, జిల్లా కలెక్టర్‌కు విన్నవించినా ఎవరూ పట్టించుకోవడం లేదని రైతు వాపోయాడు. దీంతో చేసేదేమి లేక తనతో ఉన్న రిజిస్ట్రేషన్ పత్రాలు, పట్టాదారు పాసు పుస్తకాలు, అడంగల్ తీసుకుని హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశామన్నారు. హైకోర్టులో కూడా భూమి తనకే చెందుతుందని తతీరర్పు అనుకూలంగా వచ్చిదని తెలిపాడు. కోర్టు తీర్పు తనకు అనుకూలంగా వచ్చినా అధికారులు మాత్రం తన భూమిని తనకు స్వాధీనం చేయకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని రైతు వాపోయాడు. అధికారులు తనకు తెలియకుండా వన్‌బీ, అడంగల్‌లో తన పేరుతో తొలగించడం ఎంతవరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు. అయితే తన భూమిని అధికార పార్టీ నాయకులకు అప్పగించి సాగు చేయిస్తున్నారని తెలిపారు. అధికారులు అధికార పార్టీ నాయకుకు తలొగ్గి భూ అక్రమాలకు పాల్పడుతున్నారని ఆయన ఆరోపించారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి తన భూమిని తనకు ఇప్పించాలని ఆయన కోరారు.

# తిరునాలలో రికార్డింగ్ డ్యాన్స్



**కొత్లపల్లె, జనవరి 17, ప్రభాతవార్త:** తాండవ మల్లేశ్వరస్వామి తిరునాల సందర్భంగా మండల కేంద్రమైన కొత్తపల్లెలో గురువారం రాత్రి రికార్డింగ్ డ్యాన్స్ ఏర్పాటు చేశారు. భక్తి శ్రద్ధలతో, సాంస్కృతిక కార్యక్రమాలతో నిర్వహించాల్సిన తిరునాలను యువతులతో డ్యాన్స్ చేయించడంపై పలు విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. అధికారులు కూడ చూసి చూడనట్లు వ్యవహారించిన తీరుపై పలు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

## జిల్లా స్థాయి కబడీపోటీలలో ప్రథమస్థానంలో నిలిచిన శకునాల జట్టు



**పగిడ్యాల, జనవరి 17,ప్రభాతవార్త :** నంద్యాల జిల్లా పగిడ్యాల మండలం పడరమ ప్రాతకోటలో వెలసిన శ్రీకాశీవిశ్వేశ్వర, నందీశ్వరస్వాముల వారల సంక్రాంతి తిరుణాల సందర్భగా ఉమ్మడి కర్నూలు జిల్లా స్థాయిలో జనసేన పార్టీ ఆధ్వరంలో నిర్వహించిన కబడీ పోటీలలో ప్రథమస్థానంలో శకునాల జట్టు నిలిచింది. రెండవ ఆస్థానంలో ప్రాతకోట ఆర్‌సిఎం, మూడవ స్థానంలో ప్రాతకోట హనుమాన్‌జట్టు, నాల్గవస్థానంలో వడ్డెమాను,ఐదవస్థానంలో మండ్లెం, ఆరవస్థానంలో కృష్ణారావుపేట జట్టు నిలిచింది. మొదటి బహుమతి రూ. 20వేలు, రెండవ బహుమతి రూ. 15వేలు, మూడవ బహుమతి రూ. 10వేలు, నాల్గవ బహుమతి రూ. 8వేలు, ఐదవ బహుమతి రూ. 5వేలు, ఆరవ బహుమతి రూ. 3వేలు దాతలు నగదు బహుమతులను శుక్రవారం అందజేశారు. ఆర్గనైజర్లు మిద్ద శ్రీనివాసులు, మధు, భీమనాయుడు,జనసేన పార్టీ నాయకులు సాయికృష్ణ , మధు,శేఖర్, చాంద్‌బాషా తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్ ఆదేశాలమేకు కృష్ణానదిలో ఇంజన్‌బోట్లు నిషేదం



**పగిడ్యాల, జనవరి 17,ప్రభాతవార్త :** నంద్యాల జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ ఆదేశాలమేరకు పగిడ్యాల మండలం నెహ్రూనగర్ సమీపంలోని కృష్ణానదిపై ప్రయాణికులను తరలించకుండా ఇంజన్‌బోట్లను నిషేధించినట్లు తహశీల్దార్ శివరాముడు, నందికొట్కూరు రూరల్ సిఐ సుబ్రమణ్యం తెలిపారు. శుక్రవారం వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రలోని కొల్లాపురం సమీపంలో వెలసిన శ్రీలక్ష్మినరసింహస్వామి తిరుణాల సందర్భంగా రథోత్సవానికి ఇంజన్‌బోట్లలో ప్రజలు ప్రయాణం చేస్తూ నదిలో వెళ్లెవారు. గతంలో ప్రమాదాలు చోటుచేసుకున్నందున కృష్ణాదనిలో ఇంజన్‌బోట్లలో ప్రయాణం చేయకుండా ఇంజన్‌బోట్లను జిల్లా అధికారుల ఆదేశాలమేకు నిషేధించడం జరిగిందనీ తహశీల్దార్ శివరాముడు, సిఐ సుబ్రమణ్యం తెలిపారు. ఇంజన్‌బోట్లను నిషేధించినందున ఎవ్వరు కూడా కృష్ణానిదిలో బోట్లు తిప్పకుండ ముందుజాగ్రత్తగా చర్యలలో అందులోభాగంగా నెహ్రూనగర్ ఘాట్‌వద్ద రెవెన్యూ, పోలీస్ సిబ్బందిని నియమించడంతోపాటు అధికారులు పర్యవేక్షిస్తున్నారు.

## ట్రాఫిక్ నియంత్రణపై చర్యలు చేపట్టిన పోలీసులు



**మంత్రాలయం,జనవరి 17.ప్రభాతవార్త:** ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మంత్రాలయంలో ట్రాఫిక్ నియంత్రణకు పోలీసులు శుక్రవారం చర్యలు చేపట్టారు.సిఐ పుల్లెం రామాంజులు,ఎస్ఐ మాల్యా పరమేష్‌నాయక్‌ల ఆధ్వర్యంలో చర్యలకు ఉపక్రమించారు.ఇందులో భాగంగా రాఘవేంద్ర సర్కిల్ నుండిఆర్‌టిసి బస్టాండ్ వరకు ప్రధాన రోడ్డుపై అడ్డంగా ఉంచిన బోర్డులను,వస్తువులను తీసివేయాలని ప్రజలకు ఆదేశించారు.పోలీస్ సిబ్బంది దగ్గరుండి వాహనదారులను,దుకాణాల యజమానులను హెచ్చరించి జరిమానాలు విధించారు.మరోమారు వాహనాలను ప్రధాన రోడ్డుపై ఉంచితే వాటినిసీజ్‌చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ రమణ,కానిస్టేబుల్ పరమేష్,సోమశేఖర్,జమీర్, వీరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఈబిసి మరియు కాపు కులస్థులు సబ్సిడితో కూడిన రుణాలకు ధరఖాస్తు చేసుకోండి

**కర్నూలు అర్బన్, జనవరి 17, ప్రభాతవార్త:** బిసి, ఈబిసి మరియు కాపు అనగా (కాపు, బలిజ, తెలగ,ఒంటరి) కులములకు చెందిన లబ్దిదారులు బ్యాంకు అనుసంధానంతో సబ్సిడితో కూడిన ఋణాలకు అర్హత గల లబ్దిదారులు ఏపీఓబిఎంఎంఎస్ వెబ్‌సైట్ నందు అప్లయి చేసుకోవాల్సిందిగా జిల్లా వెనుకబడిన తరగతుల సేవా సహకార సంఘం కార్యనిర్వాహక సంచాలకులు జాకీర్ హుసేన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఋణాల ధరఖాస్తులకు ఈనెల 16న చివరి దినం అయినప్పటికి ఏపీఓబిఎంఎంఎస్ వెబ్‌సైట్ సాంకేతిక కారణాల వల్ల అలస్యం అగుటవల్ల వెబ్‌సైట్ అందుబాటులో లేదు. ఈనెల 16 గడువు ముగిసిన లబ్దిదారులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు కనుక ఏపీఓబిఎంఎంఎస్ వెబ్‌సైట్ పూర్తిగా అందుబాటులోకి వచ్చిన వెంటనే తదుపరి తేదిలు తెలియజేయడం జరుగుతుందన్నారు.

## మండల సమావేశాన్ని గైర్హాజరైన అధికారులపై ఆగ్రహం

- జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేయాలనీ ఎంపిడిఓకు ఆదేశం

-నందికొట్కూరు ఎంఎల్‌ఏ గిత్త జయసూర్య



**పగిడ్యాల, జనవరి 17,ప్రభాతవార్త :** మండల సర్వసభ్యసమావేశానికి గైర్హాజరైన అధికారులై ఎంఎల్ఏ గిత్త జయసూర్య ఆగ్రహం వ్యక్తం చేశారు. స్థానిక ఎంపిడిఓ కార్యక్రమంలో శుక్రవారం ఎంపిపి మండ్ల మల్లేశ్వరి అధ్యక్షతన మండల సర్వసభ్యసమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఎంఎల్ఏ గిత్త జయసూర్య ముఖ్యఅతిధిగా హజరయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారులకు మండల సర్వసభ్యసమావేశం అంటే అంత తమాశాగావుందా హజరుకాకపోవడానికి ఏమిటి కారణమనీ ప్రశ్నించారు. మండల సర్వసభ్యసమావేశానికి గైర్హాజరైన కెసి కెనాల్, ఆర్‌టిసి, ముఖ్యంగా మత స్యశాఖ ,సాంఘీక సంక్షేమ వసతిగృహం నిర్వాహకులపై కలెక్టర్‌రు ఫిర్యాదు చేయాలనీ ఎంపిడిఓ శ్రీమతి సుమిత్రమ్మకు ఎంఎల్ఏ అదేశించారు. శ్రీశైలం రిజర్వాయర్ కృష్ణానదిలో మత్స్యసంపదను అభివృద్ధి పరిచి మత్స్యకారులకు ఉపాధికల్పించేందుకు చేపలు వదిలితే వెంటనే అలివి వలలు వేసి చేపపిల్లలు పెరగకముందే వాటి పట్టుకుంటున్నారనీ, అలివిని నిఫేధించవలసిన మత్స్యశాఖ అధికారుల పర్యవేక్షణలోపం కొట్టువచ్చినట్లు కనబడుతుందనీ వారిపై అసహనం వ్యక్తం చేశారు. ప్రజల సంక్షేమం కోసం ప్రవేశపెట్టిన పథకాలు అమలుచేయడంలోగానీ, గ్రామాల అభివృద్ధివిషయంలో సంబంధిత అధికారులు నిర్లక్ష్యంవహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. అధికారులు రాజకీయాలు చేయకుండా రాజకీయాలకు అతీతంగా అభివృద్ధికోసం తమ విదులను సక్రమంగా నిర్వహించాలనా న్నరు. ప్రతిసంక్షేమ పథకం అర్హులకు అందేవిధంగా అధికారులు అమలులో చిత్తశుద్ధితోపాటు అంకితభావంతో పనిచేయాలన్నారు. గ్రామ అభివృద్ధి కోసం నిరంతరం పాటుపడతాననీ, సర్పంచ్‌లు ఎంపిటీసిలు అభివృద్ధికి కావలసిన పంచాయతీ మండలపరిషత్ తీర్మాణాలు ఇస్తే నిదులు మంజూరు చేయిస్తామన్నారు. కృష్ణానదిలో అలివివలలు నిషేధించిన అలివివేస్తు మత్స్యసంపద అభివృద్ధినిరోదకారులపై చర్యలు తీసుకోవాలనీ తహశీల్దార్, నందికొట్కూరు రూరల్ సిఐ టి.సుబ్రమణ్యం, మత్స్యశాఖ అధికారులను ఎంఎల్ఏ అదేశించారు.మండలానికి 39పనులకు సంబంధించి రూ.2.5కోట్ల నిధులు మంజూరుచేయించాననీ అనా న్నరు. ప్రజల ఆరోగ్యాలను దృష్టిలోపెట్టుకుని తాగునీటి పారిశుద్ధ్యలేకుండా తగినచర్యలు తీసుకోవాలనీ అధికారులకు ఎంఎల్ఏ గిత్త జయసూర్య అదేశించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ శివరాముడు, సిడిపిఓ కోటేశ్వరమ్మ, ఎంపిటిసిలు, సర్పంచ్‌లు, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## వాహనదారుల సరైన ధృవీకరణ పత్రాలు కలిగి ఉండాలి



**కొత్తపల్లె, జనవరి 17, ప్రభాతవార్త:** ప్రతి వాహనదారుడు సరైన ధృవీకరణ పత్రాలుకలిగి ఉండాలని ఎస్ఐ ఎం కేశవ సూచించారు. ఆయన శుక్రవారం మండల పరిధిలోని నందికుంట గ్రామ శివారులో వాహనాల తనిఖీ చేశారు. ఈసందర భ్ంగా ఆయన మాట్లాడుతూ ఆటోలు, బైకులు, ఇతర వాహనాలు కలిగిన ప్రతి వాహనదారుడు లైసెన్స్ తప్పకుండా పొంది ఉండాలన్నారు. ఆటోలలో ఎక్కువ మంది ప్రయాణికులను ఎకి ్కంచుకొని ప్రయాణం చేయరాదన్నారు. బైక్‌పై వెళ్లె వారు తప్పకుండా హెల్మెట్ ధరించాలని, లైసెన్స్ కలిగి ఉండాలన్నారు. అనంతరం సరైన పత్రాలు లేని, నిబంధనలు పాటించని వారిపై జరిమాన విధించామన్నారు. ఈతనిఖీల్లో కానిస్టేబుల్లు మల్లిఖార్జున, ఆశ్వక్ తదితరులు పాల్గొనా న్నరు.

## కృష్ణానదిలో మరబోట్లు తిప్పితే చర్యలు

ఆంధ్రప్రదేశ్ సిద్దేశ్వరం, సంగమేశ్వర్ ఘాట్‌లకు ఆంధ్రప్రదేశ్ సిద్దేశ్వరం, సంగమేశ్వరం నుండి తెలంగాన సోమశిలకు కృష్ణానదిలో మరబోట్లు తిప్పితే చర్యలు తప్పవని ఆత్మకూరు రూరల్ సిఐ సురేష్‌కుమార్‌రెడ్డి హెచ్చరించారు. శుక్రవారం మండలంలోని కృష్ణానద పరివాహన ప్రాంతమైన సిద్దేశ్వరం వద్ద ఉన్న మరబోట్ల ఘాట్‌ను తనిఖీ చేశారు. అక్కడన్న రెవిన్యూ సిబ్బందికి పలు సూచనలు సలహాలు ఇచా ్చరు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న సింగోటం జాతరకు వెళ్లె ప్రయాణికులు బస్సుల్లో వెళ్లెలా ప్రయాణికులకు అవగాహన కల్పించాలన్నారు. బోట్ల మీద ప్రయాణం ప్రమాదకరంమని ఏవరు ప్రయాణం చేయరాదన్నారు. జిల్లా ఎస్పీ అదేశాల వచ్చేదాక బోట్ల నిర్వాహకులు కృష్ణానదిలో బోటు తిప్పరాదని హెచ్చరించారు. ప్రభుత్వ నిబంధనలు అతిక్రమించి కృష్ణానదిలో మరబోట్లలో ప్రయాణికులను తరలిస్తే చట్టపరమైన చర్యలతోపాటు అలాంటి వ ్యక్తుల బోట్లను సీజ్ చేస్తామని హెచ్చరించారు. సిద్దేశ్వరం ఘాట్ వద్ద విధులు నిర్వహిస్తున్న పలుశాఖల అధికారులు జాగ్రత్తగా ఉండాలని తెలిపారు. సిఐ వెంట రెవిన్యూ సిబ్బంది ఉన్నారు.

## ఉచిత గుండె వైద్యశిబిరం



**కర్నూలు హాస్పిటల్, జనవరి 17, ప్రభాతవార్త:** ఎంబి సంఘం తులిషాపురం కర్నూలు కిమ్స్ హాస్పిటల్ సహకారంతో తెలుగు బాప్తిష్ట్ ఫీల్డ్ సారధ్యంలో అసోసియేషన్ ప్రసిడెంట్ జెట్టి ప్రభుదాస్ ఉచిత గుండె వైద్యశిబిరం ప్రారంభించారు. కార్యక్రమానికి డిజిపి గారు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మనిషికి ముఖ్యమైనది గుండె అవసరం. ఈవిధమైన ఉచిత వైద్యశిబిరాలు ఆరోగ్యాన్ని కాపాడుకోలగరని బిపి, షుగర్, టుడికో ఉచితంగా నిర్వహించి వైద్యచికిత్సచేసిన డాక్టర్ అరుణ కందుకూరి కిమ్స్ హాస్పిటల్ వైద్య బృందం పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో జనరల్ సెక్రెటరీ జాషువా, డానియేలు, బైన గారి జాన్ వెన్షన్‌పాల్ నాగన్న, స్థానిక సంఘం వారు ఆనందం, మార్కు, లక్ష్మన్న, సామేలు, సంఘ పెద్దలు సంపూర్ణ సహకారం అందించి అనేక మంది సద్వినియోగం చేసుకోన్నారు. ఈసందర్భంగా ప్రాపర్టి కమిటీ చైర్మన్ మాట్లాడుతూ ఏర్పాటు చేసిన వారికి అనేకులకు సంతోషదాయకమన్నారు. విశ్రాంత డిజిపి మాట్లాడుతూ వైద్యశిబిరాల ద్వారా మీ గుండెకు సంబంధించి ప్రతి పరీక్ష ద్వారా రక్షించుకొని మీ ఆరోగ్యాని ్న కాపాడుకోగలరన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

**బనగానపల్లె, జనవరి17, ప్రభాతవార్త:** బనగానపల్లె విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో గల బనగానపల్లె, పాతపాడు, మరియు పసుపల సబ్‌స్టేషన్ మరియు పరిసర గ్రామాల్లో శనివారం విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని బనగానపల్లె విద్యుత్ ఏఈఈ శ్రీనివాసులు శు క్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. నేడు ఉదయం 9గంటల నుండి మధ్యాహ్నం 1గంట వరకు ఆయా సబ్‌స్టేషన్‌లల్లో మరమ్మతుల కారణంగా విద్యుత్‌కు అంతరాయం కలుగునని కావునా విద్యుత్ వినియోగదారుల, రైతులు సహకరించాల్సిందిగా ఏఈఈ శ్రీనివాసులు కోరారు. రైతులకు నేడు(శనివారం) ఒక్కరోజు మాత్రమే తొమ్మిది గంటల ఉచిత విద్యుత్ ఉదయం 4గంటల నుండి 9గంటల వరకు తిరిగి మధ్యాహ్నం 1గంట నుండి సాయంత్రం 5గంటల వరకు త్రీఫేస్ సప్లయ్ ఇవ్వబడునని ఏఈఈ తెలియజేశారు.

# కుష్టు వ్యాధి సర్వేను పకడ్బందీగా నిర్వహించాలి..

:-ఈ నెల 20 నుండి కుష్టు వ్యాధిపై ఇంటింటి సర్వే..



**కోసిగి, జనవరి 17, ప్రభాతవార్త:** జిల్లా వ్యాప్తంగా ఈ నెల 20వ తేది నుండి ఫిబ్రవరి 2వ తేది వరకు జరుగనున్న ఇంటింటి కుష్టువ్యాధి సర్వేను పకడ ్బందీగా నిర్వహించాలని వైద్యాధికారిణి డాక్టర్ రజిత పేర్కొన్నారు..శుక్రవారం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యసిబ్బందికి, ఆశా కార్యకర్తలు, ఎఎన్ఎంలకు కుష్టువ్యాధి సర్వేపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సర్వే నిర్వహించేటప్పుడు ప్రతి ఒక్కరికి చర్మం స్పర్శ లేని మచ్చలు, మందమైన మెరిసే జిడ్డుగల చర్మం, చెవులపైన, వీపుమీద, ఎదపై, నొప్పిలేని బొడిపెలు, కనుబొమ్మలు, కనురెప్పల వెంట్రుకలు రాలిపోవుట, కనురెప్పలు మూతపడకపోవడం, కాళ్లు చేతులు తిమ్మిర్లు లేక జోములు కలిగి ఉండుట, అరచేతులు, అరికాళ్లలో స్పర్శ కోల్పోవుట మొదలగు లక్షణాలు ఉంటే గుర్తించి వారిని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు.. ఈ అనుమానిత లక్షణాలు ఉన్న వారిలో లెప్రసీ(కుష్టువ్యాధి) కేసు నిర్ధారణ చేసి వారికి చికిత్స ఇవ్వడం జరుగు తుందనా ్నరు.ఈ చికిత్స పి.బి కేసునకు ఆరు నెలలు, ఎం.బి కేసునకు 9 నెలలు చికిత్స జరపడం జరుగుతుందన్నారు..అనంతరం కుష్టువ్యాధి సర్వేకుసంబం దించిన బ్యానర్లు, వాల్పోస్టర్లను విడుదల చేసారు..ఈ అవగాహన కార్యక్రమంలో సిహెచ్ఓ ఈశ్వరమ్మ, ఎంపిహెచ్ఈవో శ్రీనివాసులు, ఎల్లప్ప, సూపర్వైజర్ రాముడు, ఎఎన్ఎంలు, ఎంఎల్హెచ్పిలు, ఆశా వర్కర్లు, తదితరులు పాల్గొన్నారు..

## కౌలు రైతులకు పంట రుణాలు ఇవ్వాలి:

:-బ్యాంకు ఎదుట రైతు సంఘం నిరసన..



**కోసిగి, జనవరి 17, ప్రభాతవార్త:** పంటలు సాగు చేస్తున్న కౌలు రైతులకు బ్యాంకులు పంట రుణాలను అందించాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం డిమాండ్ చేసింది..శుక్రవారంకోసిగిలోని స్టేట్ బ్యాంకు ఎదుట ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో సిపిఐ నాయకులు నిరసన వ్యక్తం చేసారు..సిపిఐ మండల కార్యదర్శి, మంత్రాలయం నియోకవర్గ సిపిఐ బాధ్యులు గోపాల్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కార్యదర్శి పంపన్నగౌడ్, తిమ్మయ్యలు మాట్లాడుతూ వ్యవసాయ భూములను కౌలుకు తీసుకుని సాగు చేస్తున్న రైతులు పంటల దిగుబడి రాక తీవ్రంగా నష్టపోతున్నారన్నారు.దీంతో అప్పుల పాలై రైతులు సాగును వదిలి ఉపాధి కోసం ఇతర ప్రాంతాలకు వలస వెళ్లుతున్నారని ఆవేదన వ్యక్తం చేసారు..చాలా మంది భూమిలేని నిరుపేదలు ఉన్నారని, వీరికి కౌలు గుర్తింపు కార్డులు లేకపోవడంతో పలు పథకాలను కోల్పోతున్నారని తెలిపారు.. ఇలాంటి వారినిప్రభుత్వం గుర్తించి కౌలురైతులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలన్నారు.. అలాగే గుర్తింపు కార్డులకు సంబంధం లేకుండా కౌలు రైతులకు పంట రుణాలుమంజూరు చేయాలని డిమాండ్ చేసారు..అనంతరం స్టేట్బ్యాంకు మేనేజర్కు వినతి పత్రం అందించారు.. ఈ కార్యక్రమంలో కౌలురైతుల సంఘంజిల్లా ఉపాధ్యక్షులు మాజు, ఆంజనేయ, కౌతాళం సిపిఐ నాయకులు ఈరన్న, రైతులు రోశయ్య, ఈరన్న, తాయప్ప, తదితరులు పాల్గొన్నారు..

## విధుల పట్ల అలసత్వం వహిస్తే చర్యలు తప్పవు

**హాలహర్వి, జనవరి17, ప్రభాతవార్త;** సచివాలయ ఉద్యోగులు విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని ఎంపీడీఓ వరలక్ష్మి హెచ్చరించారు. శుక్రవారం మండలంలోని బాపురం, గూళ్యం సచివాలయాన్ని ఆమె తనిఖీ చేశారు. సచివాలయంలో కొంతమంది సచివాలయ ఉద్యోగులు తంబ్ వేసి ఫీల్డ్ వర్క్పై వెళ్లినట్లు మూమెంట్ రిజిస్టర్ రాసి విధులకు డుమ్మా కొట్టారు. సచివాలయంలో విధులకు డుమ్మా కొట్టిన సిబ్బందిపై ఎంపీడీఓ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫీల్డ్ వర్క్ పేరుతో విధులకు డుమ్మా కొట్టిన సచివాలయం ఉద్యోగులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వారికి షోకాజ్ నోటీసులు జారీ చేస్తామన్నారు. మండలంలో 15 సచివాలయాలకు గానూ 40 మంది మాత్రమే సచివాలయ ఉద్యోగులు ఉన్నారని చెప్పారు. ఉన్న సచివాలయంలో ఉద్యోగులు కూడా ఫీల్డ్ వర్క్ పేరుతో విధులకు డుమ్మా కొట్టడం, సెలవుపై వెళ్లడం చేస్తున్నారని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. విధుల పట్ల నిర్లక్ష్యం చేసిన సచివాలయ ఉద్యోగులకు షోకాజ్ నోటీసులు జారీ చేసి కలెక్టర్కు సరెండర్ చేస్తామన్నారు. సెలవులపై వెళ్లిన సచివాలయం ఉద్యోగులు వెంటనే డ్యూటీలో జాయిన్ కావాలన్నారు. లేనిపక్షంలో వారిని కలెక్టర్కు సరెండర్ చేసి సస్పెండ్ చేయిస్తామని చెప్పారు.

## రేపు నల్లగుండ్లకు ఎమ్మెల్యే రాక



**తుగ్గలి, జనవరి 17, ప్రభాతవార్త:** హజరత్ సయ్యద్ మునీర్ భాష(మునిస్వామి)ల వారి 3వ ఉరుసు మహోత్సవం నేడు గంధం, రేపు ఉరుసు, ఎల్లుండి జియారత్ను గ్రామ పెద్దల సహాయ, సహకారాలతో అత్యంత వైభవంగా నిర్వహించడం జరుగుతుందని గ్రామపెద్దలు తెలిపారు. ఉరుసు సందర్భంగా మండలంలోని నల్లగుండ్ల గ్రామానికి రేపు పత్తికొండ ఎమ్మెల్యే కెఈ శ్యాంకుమార వస్తున్నారన్నారు. ఉరుసు మహోత్సవంలో ఎమ్మెల్యే పాల్గొని స్వామి వారిని దర్శించుకుని దాతలు గొర్ల గిడ్డయ్య కుమారుడు కూసినేని శేఖర్ సహాయ, సహకారంతో నూతనంగా నిర్మించిన ముఖ ద్వారంను ఎమ్మెల్యే చేతుల మీదుగా ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు. అలాగే ఉరుసు మహోత్సవం సందర్భంగా రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలను నేటి నుండి నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మొదటి బహుమతి రూ.20వేలు దాతలు చందోలి సర్పంచ్ రంగప్ప, కోళ్ల రంగన్న నల్లచెలిమిల, 2వ బహుమతి రూ.15,016లు దాతలు మజీర్(ముబారక్ టెండర్స్ ఎంకె కొట్టాల), 3వ బహుమతి రూ.10,016లు తెలుగు యువత మండల అధ్యక్షుడు గిరిగేట్ల సత ్యప్రకాష్, 4వ బహుమతి రూ.5,016లు దేవదాసుగౌడ్, నునసరాళ్లలు విజేతలకు అందచేయనున్నట్లు గ్రామపెద్దలు, ప్రజలు తెలిపారు.

## రామాంజనేయులు కుటుంబానికి ఎమ్మార్పీఎస్ఎస్ అండగా ఉంటుంది..!

:- ఎమ్మార్పీఎస్ఎస్ నేత మరణం చాలా బాధాకరం

:- రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ టిఎం రమేష్ మాదిగ



**చిప్పగిరి, జనవరి 17, ప్రభాతవార్త:** ఎమ్మార్పీ ఎస్ఎస్ కర్నూలు జిల్లా అధికార ప్రతినిధి ఖాజీపురం రామాం జనేయులు కుటుంబానికి ఎమ్మార్పీఎస్ఎస్ అండగా ఉంటుందని రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ టిఎం రమేష్ మాదిగ పేర్కొన్నారు. చిప్పగిరి మండలంలో శుక్రవారం ఖాజీపురం గ్రామంలో రామాంజనేయులు అంత ్యక్రియలకు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ టిఎం రమేష్ మాదిగ పాల్గొని రామాంజనేయులు భౌతికకాయానికి పూలమాలలు వేసి ప్రగాఢ సానుభూతిని, సంతాపం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ఎస్లో కాజీపురం రామాంజనేయులు మాదిగ జిల్లా అధికార ప్రతినిధిగా మాదిగల కోసం పనిచేస్తున్నట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో అతన్ని విచక్షణారహితంగా దాడి చేసి గాయపరిచి మృతికి కారకులైన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. అలాగే ప్రభుత్వం రామాంజనేయులు కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకోవాలని ప్రభుత్వం సహాయం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ఎస్ ఆలూరు తాలుక అధ్యక్షులు కురవెల్లి ఉదయ్కుమార్, పత్తికొండ మండల అధ్యక్షుడు రంగన్న, తుగ్గలి మండల కార్యదర్శి రామాంజనేయులు, ఎమ్మార్పీఎస్ నాయకులు పాల్గొన్నారు.

## సిఎం సహాయనిధి..పేదలకు పెన్నిధి..!



**తుగ్గలి, జనవరి 17, ప్రభాతవార్త:** ఆపదలో ఉన్న పేదవారికి సిఎం సహాయనిధి అండగా ఉంటుందని పత్తికొండ ఎమ్మెల్యే కెఈ శ్యాంకుమార్ పేర్కొన్నారు. శుక్రవారం పత్తికొండ పట్టణంలోని పార్టీ కార్యాలయం నందు తుగ్గలి మండలం జొన్నగిరి గ్రామానికి చెందిన సంఘాల ఆనందమ్మ (రూ.30,700), రాంపల్లి గ్రామానికి చెందిన అంగడి సుభాష్ చంద్రబోస్(రూ.30,200)లకు ఎమ్మెల్యే ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్యాంకుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలోని పేదప్రజల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం పాటుపడుతుందని అన్నారు. లక్షలు ఖర్చు చేసి కార్పొరేట్ వైద్యశాలల్లో చికిత్స చేయించుకోలేని వారికి సిఎం సహాయనిధి పథకం కొండంత అండగా ఉంటుందన్నారు. వైద్య సహాయం కోసం సిఎం చంద్రబాబు అందించిన నిధులు తమకు అందేలా కృషి చేసిన పత్తికొండ ఎమ్మెల్యేకు లబ్దిదారులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు తిరుపాల్నాయుడు, బిసి సెల్ మండల అధ్యక్షుడు సంఘాల కృష్ణ, లక్ష్మణస్వామి, ఓబులేసుతో పాటు మరింతమంది టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రామాంజనేయులు మృతి బాధాకరం

:- మండలంలో ఫ్యాక్షన్పై పోలీసులు దృష్టి సారించాలి

:- టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి వైకుంఠం శివప్రసాద్



**చిప్పగిరి, జనవరి 17, ప్రభాతవార్త:** చిప్పగిరి మండలం ఖాజీపురం గ్రామానికి చెందిన టిడిపి సీనియర్ నాయకులు రామాంజనేయులు మృతి చాలా బాధాకరం అని ఏపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి వైకుంఠం శివప్రసాద్ పేర్కొన్నారు. శుక్రవారం ఖాజీపురం గ్రామానికి వెళ్లి రామాంజనేయులు భౌతిక కాయాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించి సంతాపం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి వైకుంఠం శివప్రసాద్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ పటిష్ఠతకు ఆయన చేసిన సేవలు మరువలేనివన్నారు. వారి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు. వారి కుటుంబానికి దేవుడు మనోధైర్యం కల్పించాలని ఆశాభావం వ్యక్తం చేశారు. వారి కుటుంబానికి పార్టీ అండగా నిలుస్తుందని తెలిపారు. చిప్పగిరి మండలంలో ఇలాంటి గొడవల వల్ల హత్యలు జరుగకుండ పోలీస్ అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జ్యోతిబాసు ఆశయాల కోసం కృషి చేద్దాం..!

:- సిపిఎం నాయకులు మైనా



**ఆలూరు, జనవరి 17, ప్రభాతవార్త:** జ్యోతిబాసు ఆశయాల కోసం ప్రతిఒక్కరు కృషి చేయాలని సిపిఎం ఆలూరు ప్రాంతీయ కమిటీ నాయకులు మైనా, షాకీర్లు అన్నారు. శుక్రవారం పట్టణంలోని సిపిఎం కార్యాలయంలో జ్యోతిబాసు వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జ్యోతిబాసు కార్మికుల కోసం ఎనలేని పోరాటం చేశారని ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు కృష్ణ, ఈరన్న, విఠల్, ఈశ్వర్గౌడ్ తదితరులున్నారు.

## పత్తికొండలో నేడు రక్తదాన శిబిరం ఏర్పాటు

**తుగ్గలి, జనవరి 17, ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు వర్ధంతి సందర్భంగా పత్తికొండ పట్టణంలోని పార్టీ కార్యాలయం నందు ఎమ్మెల్యే కెఈ శ్యాంకుమార్ ఆధ్వర్యంలో నేడు రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆ పార్టీ మండల అధ్యక్షుడు తిరుపాల్నాయుడు తెలిపారు. కావున తుగ్గలి మండలంలోని రాష్ట్ర, జిల్లా నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, ఎన్టిఆర్ అభిమానులు, పార్టీ సానుభూతిపరులు పెద్దఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## తాగునీటి సమస్య తలెత్తకుండ చూస్తాం..!

:- సర్పంచ్ చలవాది రంగమ్మ



**హొళగుంద, జనవరి 17, ప్రభాతవార్త:** ముందస్తు వేసవిని దృష్టిలో ఉంచుకుని గ్రామంలో తాగునీటి సమస్య తలెత్తకుండ చూస్తానని మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ చలవాది రంగమ్మ, పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్గౌడ్లు అన్నారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి రాజశేఖ ర్గౌడ్, సర్పంచ్ తనయుడు పంపాపతిలు ప్రభాత వార్తతో మాట్లాడుతూ సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు మెంబర్ల సహకారంతో దాదాపు రూ.10లక్షలతో నూతన పైప్లైన్ ఏర్పాటు చేసి గ్రామంలో తాగునీరు అందిస్తామన్నారు. గ్రామప్రజలు కూడా తమకు సహకరించాలని కోరారు. అలాగే ఇంటి పన్ను, కొళాయి పన్ను చెల్లించి రశీదు పొందాలని సూచించారు. గ్రామంలో అక్రమ కొళాయిదారులకు ఎక్కువగా ఉన్నారని అలాంటి వారు ఈ నెల చివరిలోగా నీటి పన్ను చెల్లించి పంచాయతీ అభివృద్ధికి తోడ్పాటునందించాలన్నారు.

## ఈకేవైసీ తప్పనిసరి




**కొత్తపల్లె, జనవరి 17, ప్రభాతవార్త:** రబీ సీజన్లో పంట నమోదు చేసుకున్న ప్రతి రైతు ఈకేవైసీ తప్పనిసరిగా చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి కె మహేష్ రైతులకు సూచించారు. ఆయన శుక్రవారం మండల పరిధిలోని దుద్యాల, కొక్కెరంచ గ్రామాల్లో పొలం పిలుసో ్తంది కార్యక్రమం నిర్వహించారు. ఈసందర ్భంగా ఆయన మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్ నందు కంది పంట వేసిన రైతులందరు సంబంధిత రైతు సేవా కేంద్రం నందు ప్రభుత్వ మద్దతు ధర రూ.7,550కి కందులు కొనుగోలు కొరకు ముందస్తుగా నమోదు చేయించుకోవాలన్నారు. సొసైటి బ్యాంకు నందు ఖాతా కలిగిన రైతులందరు అయా గ్రామాల రైతు సేవా కేంద్రం నందు ఈకేవైసీ తప్పనిసరిగా చేయించుకోవాలన్నారు. అనంతరం కంది మరియు మినుము పంటల్లో వచ్చే తెగుళ్ల వాటియ యొక్క యాజమాన్య పద్దతులను రైతులకు వివరించారు. ఈకార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు బి శేషు, ఆశోక్కుమార్, ఎంపీఈఓ పల్లవి, రైతులు పాల్గొన్నారు.

## కృష్ణాపురం గ్రామంలో సీసీరోడ్ల నిర్మాణానికి భూమిపూజ

మండల అధ్యక్షుడు శివప్రసాద్రెడ్డి

నియోజకవర్గ అభివృద్ధి ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డితోనే సాధ్యం



**ఆత్మకూరు, జనవరి17, ప్రభాతవార్త:** నియోజకవర్గ అభివృద్ధి ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డితోనే సాధ్యమవుతుందని టిడిపి మండల అధ్యక్షుడు శివప్రసాద్రెడ్డి తెలిపారు. శుక్రవారం మండల పరిధిలోని కృష్ణాపురం గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న సీసీరోడ్డు పనులకు భూమి పూజ చేశారు. ముందుగా గ్రామ నాయకుడు మూగి శివారెడ్డి ఆధ్వర్యంలో శివప్రసాద్రెడ్డి, కాంట్రాక్టర్ రాజాగోపాల్రెడ్డిలను మర్యాద పూర్వకంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా టిడిపి మండల అధ్యక్షుడు శివప్రసాద్రెడ్డి మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి కోసం రాష్ట్రంలో కూటమి ప్రభుత్వంలో ప్రజలకు మౌళిక సదుపాయాలు కల్పించడంలో ముందుంటుందని గుర్తు చేశారు. నియోజకవర్గంలో గ్రామాల అభివృద్ధి కోసం ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి ప్రత్యేక చొరవ తీసుకోని ప్రజలకు ఉపయోగపడే విదంగా గ్రామ అభివృద్ధిని కొనసాగిస్తున్నారని వివరించారు. నియోజకవర్గంలో దాదాపుగా గ్రామాలలో సీసీరోడ్ల పనులు శరవేగంగా కొనసాగించడం హర్శించదగ విషయమన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి గ్రామ నాయకులు పెద్దస్వామిరెడ్డి, చిన్నస్వామిరెడ్డి, నారాయణరెడ్డి, దేవేంద్రగౌడ్, రాజాప్రతాప్రెడ్డి, తదితరులు పాల్గోన్నారు.

## స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్ కార్యక్రమం విజయవంతం చేయండి

-ఎంపీడిఓ భాగ్యలక్ష్మి



**రుద్రవరం, జనవరి 17, ప్రభాతవార్త:** స్వచ్ఛ ఆంధ్ర- స్వచ్ఛ దివస్ కార్యక్రమం విజయవంతం చేయాలని ఎంపీడిఓ భాగ్యలక్ష్మి తెలిపారు. శుక్రవారం ఆమె మాట్లాడుతూ మన రాష్ట్ర ముఖ్యమంత్రి అదేశాల మేరకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారు ప్రతినెల మూడవ శనివారం స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని పంచాయితీ కార్యదర్శులు మీ గ్రామంలో ఉన్నటువంటి ప్రజా ప్రతినిధులు ప్రజలకు ఈవిషయం తెలియజేసి వారి తప్పకుండా స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్లో పాల్గొనే విధంగా చూడాలన్నారు. అలాగే ఒక బ్యానర్ తయారుచేయించి గ్రామాల్లో ఉన్న స్కూల్స్, అంగన్వాడీ సెంటర్లు, బస్సులు నిలుపు స్థలాల్లో మొదలైన స్థలాల్లో ఉన్న చెత్త కుప్పలు ఎత్తివేయడం మరియు పారిశుద్ధ్యం పనులు చేయించాలన్నారు. స్కూల్ పిల్లలు మరియు ప్రజలతో మానవహారం చేయించాలన్నారు. అలాగే మధ్యాహ్నం నుండి గ్రామాల్లో మండలంలో ఉన ్నటువంటి అన్ని ప్రభుత్వ కార్యాలయాలను క్లీన్ చేసి వాటికి సంబంధించి ఫోటోలను గ్రూప్ల్లో పోస్టుచేసి ఈస్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంపీడిఓ తెలిపారు.

## 19న 71వ సీనియర్స్ కబడ్డీ సెలక్షన్స్

**ఆదోనిలీగల్, జనవరి17, ప్రభాతవార్త;** ఈనెల 19వ తేదీన ఆదివారం ఉదయం 9 గంటలకు కర్నూలు అవుట్ డోర్ స్టేడియంలో 71వ సీనియర్ పురుషులు, మహిళలు జిల్లాస్థాయి కబడ్డీ సెలక్షన్ నిర్వహి స్తున్నట్లు కర్నూలు జిల్లా కబడ్డీ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ ఎస్.అమర్ ప్రకాష్ శుక్రవారం తెలిపారు. ఆసక్తి గల క్రీడాకారులు వారి ఆధార్ కార్డుతో పాటు పురుషులు బరువు 85 కేజీల్లోపు, మహిళల బరువు 75 కేజీల్లోపు ఉండాలన్నారు. ఇక్కడ ఎంపికైన వారు విశాఖపట్నం జిల్లా అనకాపల్లి అంకుపాలెంలో జనవరి 25వ తేదీ నుంచి 27వ తేదీ వరకు 71వ రాష్ట్రస్థాయి సీనియర్ కబడ్డీ పోటీలు నిర్వహిస్తామన్నారు. కర్నూలు జిల్లా కబడ్డీ అసోసియేషన్ ప్రెసిడెంట్ మల్లికార్జున్రెడ్డి, సెక్రటరీ ఆర్.శుభకర్, సెలక్షన్ కమిటీ విజయ్, గోవింద్, శీనన్న ఆధ్వర్యంలో ఈ పోటీలు జరుగుతాయన్నారు. మరిన్ని వివరాల కోసం 9701012329 నంబర్ను సంప్రదించాలన్నారు.

## బేతంచెర్లలో ఎపిఎం, సీసీలను సస్పెండ్ చేయాలి - సిఐటియు




**ఆత్మకూరు, జనవరి17, ప్రభాతవార్త:** విఓఏ లక్ష్మిదేవి ఆత్మహత్యయత్నానికి కారణమైన బేతంచెర్ల మండలం ఎపిఎం, సీసీలపై చట్టపరమైన చర్యలు తీసుకోని, సస్పెండ్ చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు ఏసురత్నం, పట్టణ కార్యదర్శి రామ్ నాయక్, మండల కార్యదర్శి బాస్కర్, విఓఏ సంఘం నాయకులు శ్రీనునాయక్లు డిమాండ్ చేశారు. శుక్రవారం పట్టణంలోని అంబేద్కర్ ముందు సిఐటియు ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు మాట్లాడుతూ వెలుగు ఎపిఎం, సీసీలు 29మంది విఓఏలను తొలగించామని చెప్పి రంగాపురం విఓఏ లక్ష్మిదేవిని వేదించడంతో వెలుగు కార్యాలయం ఎదుట పేడ రంగు తాగి ఆత్మహత్యయత్నానికి పాల్పడిందన్నారు. స్కీమ్ వర్కర్లపై, విఓఏలపై రాజకీయ వేదింపులు ఆపాలన్నారు. ఎన్నో సంవత్సరాల నుంచి విఏఓగా విదులు నిర్వహిస్తున్న లక్ష్మిదేవిని రాజకీయ వేదింపులు చేస్తూ తొలగించడం దారుణమన్నారు. ఇలాంటి సంఘటనలు పునరావృత్తం అవుతే సిఐటియు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున్న ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు పట్టణ ఉపాధ్యాక్షులు రణదీర్, ఇస్మాయిల్, ప్రజా సంఘాల నాయకులు స్వాములు, సుధాకర్ , సంపత్, శివశంకర్ , సురేష్, ఇస్మాయిల్, సరాళదేవి, కార్మికులు, తదితరులు పాల్గోన్నారు.

## మంత్రి బీసీ ఆధ్వర్యంలో నేడు మెగా రక్తదాన శిబిరం

**బనగానపల్లెరూరల్, జనవరి17, ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణంలోని స్థానిక తేదేపా కార్యాలయం నందు శనివారం దివంగత ముఖ ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు 29వ వర్ధంతి సందర్భంగా రాష్ట్ర రోడ్లు, భవనాలు, మౌలిక సదుపాయాలు మరియు పెట్టుబడుల శాఖ మంత్రి బీసీ జనార్ధన్రెడ్డి ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయనున్నట్లు మంత్రి క్యాంప్ కార్యాలయ సిబ్బంది శుక్రవారం తెలిపారు. ఈ మేరకు శనివారం ఉదయం 9.30గంటలకు రక్తదాన శిబిరాన్ని మంత్రి ప్రారంభించనున్నట్లు వారు తెలియజేశారు. కావునా నియోజకవర్గం పరిధిలోని ఆయా మండలాలకు చెందిన కూటమి నాయకులు, కార్యకర్తలు, ముఖ్యనాయకులు, బీసీ కుటుంబ అభిమానులు, ప్రజలు పెద్దఎత్తున పాల్గొని రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయవల్సిందిగా వారు కోరారు.

## శ్రీ చౌడేశ్వరిదేవికి వైభవంగా పల్లకి మహోత్సవం



**బనగానపల్లెరూరల్, జనవరి17, ప్రభాతవార్త:** మండలంలోని నందవరం గ్రామంలో వెలసిన శ్రీ చౌడేశ్వరిదేవి ఆలయం నందు శుక్రవారం సందర్భంగా అమ్మవారికి వైభవంగా పల్లకి మహోత్సవాన్ని నిర్వహించారు. ఈ మేరకు వేకువజామునే గర్భాలయంలో కొలువుదీరిన అమ్మవారి మూలవిరాట్కు ప్రత్యేక పూజలు, అభిషేకాలు, కుంకుమార్చనలు ఆలయ అర్చకులు నిర్వహించారు. అలాగే సాయంకాలం అమ్మవారి ఉత్సవమూర్తిని అందంగా అలంకరించి పల్లకి నందు కూర్చుండజేసి ఆలయ ప్రాంగణంలో శాస్రోక్తంగా మరియు వైభవోపేతంగా పల్లకి మహోత్సవాన్ని నిర్వహించారు. తదనంతరం అమ్మవారి తీర్థప్రసాదాలను ఆలయ అర్చకులు భక్తులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో కామేశ్వరమ్మ, అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ బదిలీల్లో విద్యాసంవత్సరాలనే పరిగణలోకి తీసుకోవాలి



**కర్నూలు విద్య, జనవరి 17, ప్రభాతవార్త:** ఉపాధ్యాయ బదిలీల్లో విద్యాసంవత ్సరాలనే పరిగణలోకి తీసుకోవాలని కడప ప్రాంతీయ సంయుక్త సంచాలకులుగా (ఆర్జేడి)గా బాధ్యతలు చేపట్టిన కె శ్యాముల్ని జిల్లా అధ్యక్షుడు ఎస్ గోకారి, రాష్ట్ర పూర్వ ప్రదాన కార్యదర్శి హెచ్ తిమ్మన ్న, జిల్లా అదనపు ప్రధాన కార్యదర్శి పి నాగేంద్రప్పలు కోరారు. ఈసందర ్భంగా ఆర్జేడిగా బాధ్యతలు చేపట్టిన కె శ్యాముల్ని మర్యాదపూర్వకంగా కలిసి ఆయన పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ జరగబోయే పదోన్నతుల్లో హెచ్ఎం/ఎంఈఓలకు పదోన్నతు చానల్ పెంచాలని, క్లస్టర్ స్కూల్ కాంప్లెక్స్ పరిధి పెరుగుతున్న నేపద్యంలో గ్రేడ్-1 హెచ్ఎం పోస్టులు మంజూరు చేయాలని ఉన్నత పాఠశాలల్లో సమాంతరంగా తెలుగుమీడియంను కొనసాగించాలని జీవో నం.117ను రద్దుచేయుటకు ప్రభుత్వం విడుదల చేసి ఉత్తర్వులను స్వాగతీస్తున్నామని పేర్కొన్నారు. విడుదల చేయబోయే డిఎస్సీలో మైనర్ మీడియాలో అన్ని బా ్యక్లాగ్ పోస్టులను పూర్తిచేసేలా చర్యలు తీసుకోవడంతో పాటు అయా పోస్టులను బదిలీల్లో ఖాలీలుగా చూపి భర్తీచేయాలని కోరగా సానుకూలంగా స్పందించిన ఆర్జేడి ఈసమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషిచేస్తానని హామి ఇచ్చారు.

## సబ్సీడీ రుణాలకు దరఖాస్తు చేసుకోవాలి

**హొళగుంద, జనవరి 17, ప్రభాతవార్త:** బిసి, ఇ.బి.సి మరియు కాపు(కాపు, బలిజ, తెలగ, ఒంటరి) కులానికి చెందిన లబ్దిదారులకు బ్యాంకు అనుసంధానంతో సబ్సీడీతో కూడిన రుణాలకు అర్హత కలిగిన లబ్దిదారులు దరఖాస్తు చేసుకోవాలని ఎంపిడిఓ విజయలలిత శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఏపిఓబిఎంఎంఎస్ వెబ్సైట్ నందు 8-1-2025 నుండి 16-1-2025వరకు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. గడువు ముగిసినా లబ్దిదారులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఏపిఓబిఎంఎంఎస్ వెబ్సైట్ పూర్తిగా అందుబాటులోకి వచ్చిన వెంటనే తదుపరి తేదీలు తెలియజేస్తామన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడుదాం



**శిరివెళ్ల, జనవరి 17, ప్రభాతవార్త:** పరా ్యవరణకు ప్రతిఒక్కరు సామాజిక బాధ్యతగా మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడదామని మండల కేంద్రంలోని కెనరా బ్యాంకు మేనేజర్ షేక్షావలి అన్నారు. ఎంపీడిఓ కార్యాలయంలో శుక్రవారం స్వచ్ఛత ప్లాంటినేషన్ దుస్తులు పెట్టుకొని గులాబి మొక్కలు నాటారు. ఈసందర ్భంగా ఆయన మాట్లాడుతూ స్వచ్ఛమైన ఆహ్లాదకరమైన వాతావరణం కోసం నాటిని ప్రతిమొక్కను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతిఒక్కరు తీసుకోవాలన్నారు. ఈ భూ మండలంపై కాలుష్యాన్ని తగ్గించేందుకు వర్షాలు కురిసేందుకు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. ఈకార్యక్రమంలో ఈఓఆర్డీ శ్రీనివాస్ శర్మ, గ్రామ పంచాయితీ ఈఓ ఆశ్విన్కుమార్, వెంకటస్వామి, షేక్ బార ఇమామ్, అబ్దుల్ కరీమ్, ఎంసిఓ తదితరులు పాల్గొన్నారు.

# విజయ పాల డైరీ వద్ద మరో మారు ఉద్రిక్తత

: భారీగా మొహరించిన పోలీసులు
: ముగ్గురి డైరెక్టర్ల కోసం నామినేషన్లకు గ్రీన్ సిగ్నల్
: సక్రమంగా జరగవని భూమ వర్గం అభ్యంతరం
: నామినేషన్లు వేయకుండా హుకుం
: డైరీలోకి తెచ్చుకొని వెళ్లేందుకు ప్రయత్నం
: ఉద్రిక్తత నడుమ ఎన్నికలు వాయిదా







**నంద్యాల, జనవరి 17,ప్రభాతవార్తప్రతినిధి**
నంద్యాల జిల్లా మామా కోడళ్ల మధ్య(యస్‌వి, వర్సస్ భూమా) వర్గాల మధ్య సవాళ్లు ప్రతి సవాల్ మధ్య పోరు కొనసాగుతునే ఉంది. సాధారణ ఎన్నికల ముగిసినప్పటి నుండి అళ్లగడ్డ యంయల్ఎ భూమా అఖిల ప్రియ దూకుడుగా వ్యవహరిస్తుండముతో విజయా డైరీ చైర్మన్‌గా ఉంటున్న యస్‌వి జగన్‌మోహన్‌రెడ్డి భూమా అఖిల ప్రియ మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమనే స్థాయిలో విబేదాలు కొనసాగుతున్న నేపద్యములో శుక్రవారము మరో మారు మామ కోడళ్ల మధ్య వార్ కొనసాగింది. పూర్తి వివరాలోకి వెళ్లితే నంద్యాల, కర్నూలు జిల్లాకు కలిపి యస్‌విజగన్‌మోహన్‌రెడ్డి విజయాడైరీ చైర్మన్‌గా వైసిపి ప్రభుత్వం ఏర్పడినపిదప ఎన్నికైనారు. గతంలో భూమా అఖిలప్రియ తాత భూమానారాయణరెడ్డి చైర్మన్‌గా కొనసాగేవారు ఇలాంటి తరుణంలో రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం ఏర్పాటుతో భూమా చైర్మన్ పదవికి చెక్ పెట్టారు, భూమానారాయణరెడ్డి చైర్మన్‌గా ఉన్న సమయంలో అళ్లగడ్డలో జగత్ పాలడైరీ ఏర్పాటు అయింది.అందులో బాగంగా విజయా డైరీకి భూమా అఖిలప్రియ, అమె తమ్ముడు అప్పు ఉన్నారంటు ప్రచారము సాగింది. ఇలాంటి తరుణంలో రాష్ట్రంలో రాజకీయాలు మారి కూటమి ప్రభుత్వం అదికారములోకి రావడము అళ్లగడ్డ శాసన సభ్యురాలిగా భూమా అఖిలప్రియ విజయం సాదించారు.దీనితో అమె ఒక్కసారిగా దూకుడు ప్రదర్శస్తూ ముందుకు సాగుతున్న తరుణంలో గత నవంబరు మాసములో విజయా డూరీకి వెళ్లడము జరిగింది.అక్కడి మాజీ ముఖ్య మంత్రి యన్‌టిఅర్ పోటో లేక పోవడము అలాగే ముఖ్యమంత్రి చంద్రబాబు పోటో లేక పోవడముతో ఉక్రోశముతో రచ్చ రచ్చరే పారు. దీనికి స్పందించి చైర్మన్ జగన్‌మోహ న్‌రెడ్డి కౌంటరు ఇచ్చారు అసమయంలో చాలా సార్లు మీడియా ముందుకు వచ్చారు.అనంతరము అళ్లగడ్డలో యస్‌వికి సంబందించిన అస్తులు సీజ్ కూడా జరిగాయి. అనంతరము భూమా జగత్ విఖ్యాత్‌రెడ్డి డైరెక్టర్లుగా కొనసాగుతున్న చక్రవర్తుల పల్లెకు ఎన్నిక అనివార్యం అయింది. దీనితో అయన ఎన్నిక జరిగి విజయం సాదించారు. దీనితో అప్పులు ఉన్న వారి ఎన్నిక చెల్లదంటు చైర్మన్ ఎన్నికను రద్దు చేశారు. దీనితో రెండు కుటుంబాల మధ్య పోరు మరింత పెద్దదిగా మారింది. దీనితో జగత్ విఖ్యాత్ కోర్టును అశ్రయించారు. లాంటి తరుణంలో విజయా డైరీలో మూడు డైరెక్టర్ల పదవులకు ఎన్నికలు అనివార్యం అయ్యాయి. దీనితో ఎన్నికలకు యంపిడి నోటిపికేషన్ విడుదల చేశారు.అందులో పాణ్యం నియోజక వర్గం, బనగానసల్లె, అళ్లగడ నియోజక వర్గాల్లో మూడు డైరెక్టర్లకు ఎన్నికలు జరుగాలి.అందులో శుక్రవారము నిమినేషన్‌లో, శనివారం విత్‌డ్రా 27న పోలింగు జరుగాల్సింది అందులో బాగంగా డైరీలో ఈప్రక్రియ కొనసాగుతున్న సమయంలో ఒక్క సారిగా భూమా వర్గం డైరీ వద్దకు చేరుకుంది. అక్కడ ఎన్నికల సక్రమంగా జరుగవని డైరీలోకి చోచ్చుకుని పోవడనికి యత్నించారు.దీనితో అక్కడ ఒక్క సారిగా ఉద్రృక్తత వాతావరణము ఏర్పడింది. దీనితో పోలీసులు రంగ ప్రవేశము చేశారు అయిన భూమా వర్గం లోనిక వెళ్లడానికి ప్రయత్నించగా పోలీసులు సమయస్ఫూర్తితో వ్యవహరించారు. దీనితో యండి ప్రదీప్‌కుమారు ఎన్నికలను తాత్కాలికంగా వాయిదా వేస్తున్నట్లు ప్రకటించారు.మొత్తం మీద మామా కోడళ్ల వార్‌కు వేదిక విజయా డైరీ అయిందని చెప్పారు.

# దౌర్జన్యంగా ఎన్నికల ప్రక్రియను అడ్డుకున్నారు-కాటసాని

: పథకం ప్రకారం ఎన్నికలు వాయిదా..
: టిడిపి హయాంలో పాలడైరీలు ఒక్కొక్కటి మూతపడుతున్నాయి



**నంద్యాల, జనవరి 17,ప్రభాతవార్తప్రతినిధి**
నంద్యాల పాలడైరీ డైరెక్టర్ల ఎన్నికల ప్రక్రియ అదికార టిడిపివారు పెద్దఎత్తున అప్రజాస్వామ్యంగా దౌర్జన్యము నామినేషన్‌లు వేకుండా అడ్డుకోఇవడము సరికాదని నంద్యాల జిల్లా వైసిపి పార్టీ అధ్యక్షులు కాటసాని రాంభూపాల్‌రెడ్డి మాజీ యంయల్ఎ కాటసాని రామిరెడ్డిలు అన్నారు. శుక్రవారము నంద్యాల విజయాడైరీ కి సంబందించి ఖాళీగా ఉన్న మూడు డైరెక్టరల పదవులకు ఎన్నికలను నిర్వహించేందుకు నామినేషన్‌లు కొఒరడము జరిగింది. ఈ నేపద్యములో నామినేషన్‌నే వేసేందుకు వచ్చిన పాలసొసైటీ అధ్యక్షులను టిడిపి వర్గీయులు అడ్డుకోవడము జరిగింది.పోలీసులు ఈ పరిస్థితిని నియం త్రించలేమని ఎన్నికల అదికారి పాలడైరీ మేనేజరుకు తెలియ చేయడముతో యంపిడి ఈ ఎన్నికలను వాయిదా వేస్తునట్లు ప్రకటించడము జరిగింది.అనంతరం ఎన్నికల వాయిదాపై వైసిపి పార్టీ జిల్లా అధ్యక్షులు కాటసానిరాంభూపాల్‌రెడ్డి కాటసాని రామిరెడ్డి విలేక్రకర్లతో మాట్లాడుతూ పథకము ప్రకారము ఎన్నికలను వాయిదా వేవారని దీని వెనుక ఎవరి హస్తం ఉందో తెల్చాల్సిన బాద్యత పోలీసులపైన ఉందని అరోపించారు. అప్రజాస్వామికంగా ఎన్నికల ప్రక్రియను అడ్డుకోవడము ఎంత వరకు సమంజసమన్నారు. ఖాళీగా ఉన్న డైరెక్టర్లకు సంబందించి ఎఇన్నకలు నిర్వహించేందుకు కోఅపసరెట్వు సొసైటీ అదికారులు జిల్లా కలెక్టరు మరియు హైకోర్టు మార్గనిర్దేశంతో ఎన్నికలను జరిపేందుకు సంబందిత అదికారులు నోటిఫికేషన్ ఇవ్వడము జరిగిందని అయితే ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు ముందస్తు పోలీసులు గట్టి చర్యలు చేట్టాల్సిందన్నారు. ఎన్నికలను అడ్డుకోనేందుకు టిడిపి వర్గాయులు పాల ఉత్పత్తి కర్మాగారం కార్యాలయం ఎదుట దౌఙర్జన్యం చేసి నామినేషన్‌లు వేయకుండా అడ్డుకోవడము ప్రజాస్వా మ్యంలో మంచిది కాదన్నారు. పార్టీలకుఅతీతంగా జరుగాల్సిన ఎన్నికలు వాయిదా వేయడములో ఎవరి హస్తం ఉందన్నది పోలీసులే తేల్చాలని కోరారు. గంగుల ప్రబాకరరెడ్డి మాట్లాడుతూ భూమాజగత్ విఖ్యాత్‌రెడ్డి డైరీకి రూ కోటి 30లక్షలు అప్పు ఉన్నారని ముందు దానిని చెల్లించాని అరోపించారు.

# సిఎం రిలీఫ్‌ఫండ్ చెక్కులు పంపిణీ



**ఆదోని,జనవరి 17,ప్రభాతవార్త**
సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను శుక్రవారం మాజీ ఎమ్మెల్యే,టిడిపి ఇంచార్జ్ మీనాక్షినాయుడు లబ్దిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్బంగా మీనాక్షినాయుడు మాట్లాడుతూ ఆదోని నియోజక వర్గానికి ఇప్పటివరకు దాదాపు ముఖ్యమంత్రి సహాయనిధి నుండి రూ.1,01,429లు వచ్చాయని వాటిని లబ్దిదారులకు అందచేసినట్లు తెలిపారు. అలాగే నియోజకవర్గానికి ఇంకా 74 సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు వచ్చేవి ఉన్నాయని త్వరలోనే వస్తాయన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పేదప్రజల అభ్యున్నతికై అహర్నిషలు కృషి చేస్తున్నాడన్నారు. రాష్ట్ర అభివృద్ధి సిఎం చంద్రబాబుతోనే సాధ్యమన్నారు. అనంతరం లబ్దిదారులు లక్ష్మి రూ.62,729లు,పెద్దతుంబళం శంకరప్ప రూ.38,700ల చెక్కులను మీనాక్షినాయుడు అందచేశారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# విశాఖ ఉక్కు-ఆంధ్రుల హక్కు

– చెప్పిన మాట నిలబెట్టుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబు



**కర్నూలు హాస్పిటల్, జనవరి 17, ప్రభాతవార్తః**
విశాఖ ఉక్కు-ఆంధ్రుల హక్కు..చెప్పిన మాట నిలబెట్టుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విశాఖ స్టీల్ ప్లాంట్‌కు రూ.11,400 కోట్లతో ఆర్థిక ప్యాకేజీకి ముఖ్యమంత్రి ఎంతో కృషిచేశారని టిడిపి రాష్ట్ర కార్యదర్శి, ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ నంద్యాల నాగేంద్ర అన్నారు. నాడు 1999లో వాజ్‌పేజ్ ప్రభుత్వాన్ని ఒప్పించి విశాఖ స్టీల్‌కు ఆర్థిక ప్యాకేజి తెచ్చి ఉపిరిపోసిన చంద్రబాబు నేడు మళ్లీ ప్రధాని మోదీకి ఆంధ్రుల సెంట్‌మెంట్‌ను వివరించి, ప్రైవేటీకరణ ఆపించి, ఆర్థికప్యాకేజి వచ్చేలా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు కృషిచేశారని కొనియాడారు. ఇక విశాఖ ఉక్కు పరిశ్రమ ప్రైవేటీకరణకు స్వస్తి పలికినట్టే అన్నారు.

# ఆటో - మోటార్ సైకిల్ ఢీ

– ఇద్దరికి తీవ్ర గాయాలు



**రుద్రవరం, జనవరి 17, ప్రభాతవార్తః**
మండల పరిధిలోని చిన్న కంబలూరు మెట్ట సమీపం వద్ద శుక్రవారం ఆటో, మోటార్ సైకిల్ ఢీకొన్న ప్రమాదంలో ఇద్దరికి తీవ్ర రక్తగాయాలు కాగ, మరోకరికి స్వల్పగాయాలు కావడం జరిగిందని గ్రామస్థులు తెలిపారు. శుక్రవారం గ్రామస్థులు తెలిపిన వివరాల మేరకు రుద్రవరం లోని పడమటి వీధిలో నివాసం ఉంటున్న ఉశేన్ వలి, సోఫియా దంపతులిద్దరు మోటార్ సైకిల్‌పై గాజులపల్లెకు వెళ్తుండగా గోవిందపల్లె నుండి రుద్రవరం వస్తున్న ఆటో చిన్నకంబలూరు మెట్ట వద్దకు రాగానే రెండు వాహనాలు ఢీకొనడం జరిగిందన్నారు. ఈప్రమాదంలో మోటార్ సైకిల్‌పై వెళ్తున్న భార్యభర్తలిద్దరికి తీవ్ర రక్తగాయాలు కాగ ఆటోలో వస్తున్న వ్యక్తి స్వల్పగాయాలు అయ్యాయని వారు తెలిపారు.

# చెట్టుకు ఉరి వేసుకుని యువకుడు ఆత్మహత్య



**ఆదోని,జనవరి 17,ప్రభాతవార్త**
చెట్టుకు ఉరి వేసుకుని శివ అనే యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన శుక్ర వారం మండల పరిధిలోని నాగలాపురం గ్రామ సమీపం లోని భోగ్గుల గోగులగుట్ట పక్కన పత్తిపొలంలో చోటు చేసుకుంది. వివరాల మేరకు ఇలా వున్నాయి. మండిగిరికి చెందిన శివ(35) రోజు కూలీ పనిచేసుకుంటూ జీవనం గడిపేవాడు. శివ గోనెగండ్ల మండలం పెద్దమరివీడుకు చెందిన పార్వతిని వివాహం చేసుకున్నాడు. మొన్నటి నుంచి కనిపించని శివ నాగలాపురం భోగ్గుల గోగులగుట్ట పక్కన పత్తిపొలంలో వేపచెట్టుకు ఉరి వేసుకున్నాడు. అయితే ఆత్మహత్యకు గల పూర్తి కారణాలు తెలియాల్సి ఉంది. శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆదోని ఏరియా ఆసుపత్రికి తరలించారు.

# అభివృద్ధికి బ్రాండ్ అంబాసిడర్ చంద్రబాబు

**వైకాపా హయంలో అప్పులపాలైన రైతులు - మాండ్ర,ఎమ్మెల్యే**



**జూపాడుబంగ్లా, జనవరి 17, ప్రభాతవార్త**
చంద్రబాబు అంటే అభివృద్ధికి బ్రాండ్ అంబాసిడర్.. ఆయన స్ఫూర్తితో ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ప్రజల వద్దకే పాలన అందించే దిశగా మా ప్రభుత్వం పనిచేస్తుందని నంద్యాల నియోజక వర్గం టిడిపి ఇన్‌చార్జ్ మాండ్ర శివానందరెడ్డి, ఎమ్మెల్యే గిత్త జయసూర్యలు పేర్కొన్నారు. జూపాడుబంగ్లా మండలంలోని పారుమంచాల గ్రామంలో ఎన్ఆర్‌జిఎస్ పథకం ద్వారా రాయితీపై రైతులు నిర్మించుకున్న రెండు గోకులం షెడ్లను శుక్రవారం వారు ప్రార ంభించారు. ఈ సందర ్భంగా వారు మట్లాడుతూ అభివ ృద్ది-సంక్షేమాలను బ్యాలెన్స్ చేస్తూ ఆంధ్రప్రదేశ్ పునర్నిమాణ దిశగా కూటమి ప్రభుత్వం ముందుకు వెళ్లుతుందన్నారు. ఎన్డీయే ప్రభుత్వం రాకతో..పల్లెల్లో మళ్లీ గోకులాల సందడి మొదలైందన్నారు. ప్రభుత్వం రాయితీని అందిపుచ్చుకుంటూ..పాడి పశువులు, కాడెద్దులకే కాదు..మేకలు,గొర్రెలు ఎండా వానకు తడవకుండా రైతులు షెడ్లు నిర్మించు కుంటున్నార న్నారు. అధికారంలోకి వస్తే గోకులాలను ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చిన ఎన్డీయే ..గత జూలై 1 నుంచి ఈ పథకం అమలు ప్రారంబించిందన్నారు. పూరి గుడిసెల్లో ఉండే రైతులైనా సరే.. పశువులను మాత్రం ఎండా,వానకు తడవకుండా ప్రత్యేక పాకలు ఏర్పాటు చేసుకుంటారని, వారి కష్టాలను తీర్చేందుకే 2018-19 సంవత్సరంలో అప్పటి తెదేపా ప్రభుత్వం గోకులం పథకం ప్రారంభించిందన్నారు. అప్పట్లో రైతులు పెద్ద ఎత్తున ముందుకొచ్చి షెడ్ల నిర్మాణం చేపట్టారన్నారు. అయితే వైకాపా అధికారంలోకి వచ్చిన వెంటనే వాటిని నిలిపి వేయించిందన్నారు. నిర్మించిన షెడ్లకు బిల్లులు ఇవ్వకుండా నిలిపియడంతో ప్రభుత్వ రాయితీ వస్తుందనే ఆశతో అపులు తెచ్చి షెడ్లు నిర్మించుకున్న రైతులు తీవ్ర ఇబ్బందులు పడ్డారన్నారు. పల్లెపండగ కార్యక్రమం కింద గ్రామీణ ప్రాంతాల్లో పెద్ద ఎత్తున సిసి రోడు ్ల,డ్రైయిన్ల నిర్మాణం పనులు చేపట్టడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పటికి సంక్షేమ పథకాలను విజయవంతంగా అమలు చేసో ్తందన్నారు. గత ప్రభుత్వ హయంలో కనీసం గుంతలు పూడ్చే పనులు కూడా నిర్వహించలేని పరిస్థితి వుండేదన్నారు. ఎన్టీఅర్ వర్ధంతి సందర్బంగా నందికొట్కూరులోని వెంకటేశ్వరస్వామి కళ్యాణ మండపంలో శనివారం నిర్వహిస్తున్న రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయాలని టిడిపి నాయకులకు, కార్యకర్తలకు ఎమ్మెల్యే జయసూర్య పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ టిడిపి నాయకులు మాండ్ర సురేంద్రనాధరెడ్డి, మాజీ ఎంపిపి మండడి వెంకట రమణారెడ్డి, సర్పంచ్ ప్రకాశం, టిడిపి మండల కన్వీనర్ కడియం వెంకటేశ్వర్ల యాదవ్,జిల్లా డిసిసి చైర్మెన్ పరమేశ్వరరెడ్డి, క్లస్టర్ కోఆర్డినేటర్ గిరీశ్వరెడ్డి, పిక్కిలి శ్రీనివాసులు, గుండ్రెడ్డి మోహన్ రెడ్డి, శివరామిరెడ్డి,రమణారెడ్డి, రవి యాదవ్,జంగాల పెద్దన్న, సంపత్ కుమార్ యాదవ్, వెంకటేశ్వరావు (బాబు),సుధాకర్, దేవసాయం, రవూఫ్, ఎంపిడిఓ గోపిక ృష్ణ, డిప్యూటీ తహాశీల్దార్ నాగన్న, పశుసంవర్థక శాఖ ఎడిఎ రామాంజనేయ నాయక్, ఏపిఓ గౌరీబాయి తదితరులు పాల్గొన్నారు.

# మునిసిపల్ వైస్‌చైర్మెన్ హరికిషన్‌పై జరిగిన హత్యాయత్నం కేసు నిందితుల అరెస్టు

– కారు,ద్విచక్రవాహనాన్ని సీజ్ చేసిన పోలీసులు...



**డోన్,జనవరి17,ప్రభాతవార్త**
మునిసిపల్ వైస్‌చైర్మెన్ కొట్రికె హరికిషన్‌పై జరిగిన హత్యాయత్నం కేసు నిందితులను అరెస్టు చేసినట్లు డోన్ డిఎస్పీ శ్రీనివాస్ శుక్రవారం తెలిపారు.ఈ సందర్బంగా డిఎస్పీ పాత్రికేయులతో మాట్లాడుతూ ఈనెల6న డోన్ మునిసిపల్ వైస్ ఛైర్మెన్ కొట్రికె హరికిషన్ ద్విచక్రవాహనంపై వెళ్తున్న సమయంలో అతన్ని గుత్తిరోడ్‌లో సమాధుల తోట వద్ద గుర్తుతెలియని కార్‌తో కొందరు గుద్ది గాయపడిన సంఘటనపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టామన్నారు.అయితే కేసు దర్యాప్తులో చాలా విషయాలు బయటపడ్డాయన్నారు.డోన్ మునిసిపల్ వైస్ ఛైర్మెన్ హరికిషన్ ఇటీవల వైకాపా నుంచి తెదేపాలోకి చేరి ప్రజాదరణ, తెదేపా నాయకుల మన్ననలు పొందుతూ ఎదుగుతున్నందన,అదేవిధంగా పట్టణంలోని పోచా పబ్లిక్‌స్కూల్ వద్ద మునిసిపల్ స్థలంలో ఇల్లు అక్రమంగా నిర్మించాడని శేఖర్‌యాదవ ్‌పై మునిసిపల్ అధికారులు కూల్చేందుకు నోటీసులు ఇవ్వడం వెనుక మునిసిపల్ వైస్ ఛైర్మెన్ పాత్ర ఉందని అనుమానంతో వైకాపా నూతన మండల అధ్యక్షునిగా ఎన్నికైన సోమేష్‌యాదవ్,అతని సోదరులు శేఖర్‌యాదవ్, మహమ్మద్‌రఫీ, దూద్‌పీరాలు పథకం రచించి వైస్‌ఛైర్మెన్ వెళ్తున్న ద్విచక్రవాహనాన్ని కారుతో ఢీకొట్టడం వల్ల హరికిషన్‌కు గాయాలయ్యాయన్నారు.బాధితుని ఫిర్యాదు మేరకు డోన్ పట్టణ సిఐ ఇంతియాజ్‌బాష,రూరల్ ఇన్‌స్పెక్టర్ సిఎం.రాకేష్,ఎస్సైలు శరత్‌కుమార్‌రెడ్డి, నరేంద్ర కుమార్, క్రైమ్‌పార్టీ పోలీసులు సిసి కెమెరా ఆధారంగా ఈ కేసును ఛేదించారు.వీరిని జిల్లా ఎస్పీ,డోన్ డిఎస్పీల అభినందించారు.ఈ కేసులో నిందితులు డోన్ తహాశీల్దార్ కార్యాలయంలో రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ వద్ద నేరం ఒప్పుకుని లొంగిపోయారన్నారు. వీరిని రిమాండ్‌కు తరలించామన్నారు.ఈ కేసుకు సంబంధించిన కారు,బైక్‌ను, మారణాయుధాలను స్వాధీనం చేసుకున్నట్లు డిఎస్పీ వివరించారు.

# కఠిన చర్యలు తీసుకోవాలి

– ఎమ్మెల్యే విరుపాక్షి



**ఆలూరు,జనవరి 17,ప్రభాతవార్త :** ఆలూరు చెరువును కబ్జా చేసిన వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని ఆలూరు ఎమ్మెల్యే విరుపాక్షి అన్నారు. శుక్రవారం ఎమ్మెల్యే విరుపాక్షి స్థానిక వైకాపా నాయకులు,కార్యకర్తలతో కలిసి కబ్జాకు గురైన ఆలూరు చెరువును పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విరుపాక్షి విలేకర్లతో మాట్లాడుతూ కబ్జాకు గురైన ఆలూరు చెరువును కాపాడుకునే బాధ్యత మనందరిపై ఉందన్నారు. గత 15రోజుల క్రితమే మైనర్ ఇరిగేషన్ శాఖ అధికారులకు చెరువు కబ్జా అయ్యిందనే విషయం తెలిపినా నిర్లక్ష్యం వహించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. స్థానిక సిఐ,ఎస్ఐలకు ఈ విషయంపై విన్నవించామన్నారు. తమ సొంత స్థలం అయినట్లు కొంతమంది రాజకీయ నాయకులు రాళ్లను నాటుకున్నారన్నారు. వీరి వెనుక ఎవరున్నా సహించేది లేదని పాతిన రాళ్లను మైనర్ ఇరిగేషన్ అధికారులకు తెలపడంతో తీసివేసినట్లు తెలిపారు. చెరువును కబ్జా చేసిన వారు ఏ పార్టీకి చెందిన వారైనా తాము సహించమని వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ కురువ మల్లికార్జున,వికలాంగుల జిల్లా అధ్యక్షులు రామాంజనేయులు,మహిళా అధ్యక్షురాలు శశికళ కృష్ణమోహన్,జిల్లా ఉపాధ్యక్షుడు ఎస్‌కె గిరి,జిల్లా కార్యదర్శి చిన్నఈరన్న,నాయకులు బాస్కర్‌నాయుడు, అరికెర వీరేష్,పెట్రోల్‌బంకు కిషోర్,నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# 100లీటర్ల నాటుసారా స్వాధీనం

**బనగానపల్లె, జనవరి17, ప్రభాతవార్త:** బనగానపల్లె ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో జరిపిన దాడుల్లో 100లీటర్ల నాటుసారాను స్వాధీనం చేసుకుని అక్రమంగా నాటుసారా విక్రయిస్తున్న, రవాణా చేస్తున్న వారి పై కేసులు నమోదు చేసినట్లు బనగానపల్లె ఎక్సైజ్ పోలీసులు శు క్రవారం తెలిపారు. ఎక్సైజ్ పోలీసులు తెలిపిన వివరాల మేరకు డీఎస్ఈవో మరియు ఏఈఎస్ వారి ఆదేశాల మేరకు ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో గల అవుకు మండలం రామాపురంలో తలారి సుంకమ్మ వద్ద 10లీటర్లు, బాలపుల్లయ్య వద్ద నుండి 10లీటర్లు, కొలిమిగుండ్ల మండలం తుమ్మలపెంట గ్రామంలో చింతమానుకింద రమేష్ వద్ద నుండి ద్విచక్ర వాహనంతోపాటు 60లీటర్ల నాటుసారాను స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. అలాగే ఇదే గ్రామంలో నాటుసారా అమ్ముతూ పారిపోతుండగా నాగేంద్ర మరియు వెంకటరాముడులను అరెస్ట్‌చేసి కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. అదే విధంగా బనగానపల్లె పట్టణం నందు చిన్న ఈరన్న వద్ద నుండి 10లీటర్లు, మండలంలోని పసుపలతండా గ్రామానికి చెందిన శక్రిబాయి నుండి 10లీటర్ల నాటుసారాను స్వాధీనం చేసుకుని కేసు నమోదుచేసి జడ్జి ఆదేశాల మేరకు రిమాండ్‌కు తరలించడం జరిగిందని వారు తెలిపారు. కొలిమిగుండ్ల మండలం తుమ్మలపెంట గ్రామంలో నాటుసారా విక్రయిస్తున్న వారి పై నిరంతరం దాడులు నిర్వహించాలని నంద్యాల ఏఈఎస్ వారు ఆదేశించినట్లు వారు తెలియజేశారు.

# ప్రతి మూడవ శనివారం స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివాస్

: నేటి నుండి జిల్లా వ్యాప్తంగా విసృతంగా స్వచ్ఛ ఆంధ్రదివాస్



**నంద్యాల, జనవరి 17,ప్రభాతవార్త ప్రతినిధి**
పర్యావరణ పరిరక్షణే ధ్యేయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి అదేశాల మేరకు ఈ నెల 18వ తేదిన జిల్లా వ్యాప్తంగా స్వచ్ఛ అంధ్ర దావాస కార్యక్రమాన్ని పెద్దఎత్తున నిర్వహిస్తునట్లు జిల్లా కలెక్టరు రాజకుమారి వెల ్లడించారు. ప్రతి నెల మూడవ శనివారము స్వచ్ఛ అంద్రా దివాస్ కార్యక్రమాన్ని అన్ని నివాసిత ప్రాంతాలు గ్రామ పంచాయతీలు మున్సపాల్టిలు పాఠశాలలు అసుపత్రులు బస్టాపులు రైల్వేస్టేషన్‌లు పరిశ్రమలు తదితర ప్రభుత్వం ప్రవేటు సెక్టార్లలో పరిశుబ్రత కార్యక్రమాలు విస్తృతంగా చేపట్టాలని కలెక్లరు సంబందిత అదికారులను అదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యదిక ప్రాదాన్యత ఇస్తున్న స్వచ్ఛ అంద్రా స్వచ్ఛ దివాస్ కార్యక్రమంలో ప్రతి ఒక్కరు అంకిత బావములో బాగస్వామ్యులు కావాలన్నారు.ప్రదానంగా పర్యావరణాన్ని పరిరక్షించడము పరిశుబ్రమైన వాతావరణాన్ని నెలకోల్పడము ప్రజారోగ్య పరిరక్షణ పర్యావరణంపై కాలుష్య ప్రబావాన్ని తగ్గించడము పర్యాటకులు యాత్రికులు పెట్టుబడిదారులను అహ్వానించే రీతిలో అహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పించడము అర్థిక ప్రయోజనాలు మెరుగుపరచడము పిల్లలు భవిషత్తు తరాల వారికి పర్యావరణ పరిశుబ్రతపై అవగాహణ కల్పివంచడము అనే లక్ష్యాలతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్లు కలెక్టరు పేర్కొన్నారు. ఇందులో బాగంగానే ఈనెల 18వ తేదిన పరిసరాల పరిశుబ్రతపై ప్రజలను బాగాస్వాములను చేస్తూ నంద్యాల పట్టణంలోని మున్సపాల్టి కార్యాలయం నుండి బారీ ర్యాలీని ప్రారంబించడ ముతో పాటు అర్టిసి బస్టాండులో స్వచ్ఛత కార్యక్రమంలో తాను పాల్గొంటున్న ట్లు కలెక్టరు తెలిపారు.అన్ని మున్సపాల్టి గ్రామ పంచాయతీలలో పరిశుంబ్రత కార్యక్రమాలు ముమ్మరంగా చేపట్టి చెత్తచెదారము తొలగించాలని సంబందిత అదికారులను అదేశించారు. స్వచ్ఛ అంద్రా స్వచ్ఛ దివాస కార్యక్రమానికి సంబందించి ప్రతి శాఖకు ఒక నోడల్ అదికారిని నియమించామన్నారు. పరిశుబ్రత నెలకోల్పే అంశాలను పరిగిణలోకి తీసుకుని ఉత్తమ ప్రతిభ కనబరచిన అదికారులకు బహుమతులు ప్రదానం చేస్తామని కలెక్టరు చెప్పారు.అన్ని గ్రామాలలో పెద్దఎత్తున పరిశు బ్రత కార్యక్రమాలు చేపట్టి రోడ్లు చెత్తకుప్పలు బోరుబావులు కుంటలు చెరువులు కాలువలోరి వ్యర్థపదార్థాలను తొలగించడముతో పాటు మెగా శుబ్రత డ్రైన్‌లు నిర్వహించాలని కలెక్టరు అదేశించారు. స్వచ్ఛఅంద్రా స్వచ్ఛ దివాస్ కార్యక్రమం అమలుపై యంపిడిఓలు అర్‌డబ్యుయస్ పంచాయతీ,గ్రామ స్థాయి సిబ్బంది అందరూ ప్రత్యేక దృష్టిసారించి విజయవంతము చేయాలని కోరారు.

# పావురాలగుట్ట అడవి ప్రాంతంలో నాటుసారా స్థావరాలపై దాడులు

: ఆత్మకూరు ఎక్సైజ్‌సిఐ కిషోర్‌కుమార్
: 1300ల లీటర్ల బెల్లం ఊట ధ్వంశం



**ఆత్మకూరు,జనవరి17,ప్రభాతవార్త:**
పావురాలగుట్ట అడవి ప్రాంతంలోని నాటుసారా స్థావరాలపై శుక్రవారం ఆత్మకూరు ఎక్సైజ్‌సిఐ కిషోర్‌కుమార్ ఆధ్వర ్యంలో దాడులను కొనసాగించారు. 1300ల లీటర్ల బెల్లం ఊట, నేలపాలు చేసినట్టు ్ల తెలిపారు. సిద్దాపురం గ్రామ సమీపంలోని అక్రమంగా నాటుసారా బట్టీలను నిర్వహిస్తున్నారనే సమాచారం ఎక్సైజ్ అధికారులకు రావడంతో నంద్యాల జిల్లా ఎక్సైజ్ సూపరిడెంట్ రవికుమార్ ఆదేశాలతో దాడులు చేపట్టడం జరిగిందన్నారు. గ్రామీణ ప్రాంతాలలో అక్రమంగా నాటుసారా తయారి కేంద్రాలు, అమ్మకాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకోక తప్పదని ఘాట్‌గా హెచ్చరించారు. నాటుసారా నిరూ ్మలనపై గ్రామీణ ప్రాంత ప్రజలు ఎక్సైజ్‌శాఖ అధికారులకు సమాచారం 9440902585, 9177299067, 8328307774 నెంబరులకు పోన్ చేసి సమాచారం ఇచ్చిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామన్నారు. నల్లమల అటవీ ప్రాంతంలో నాటుసారా స్థావరాలపై దాడులు కొనసాగించే విధంగా ఎక్సైజ్‌శాఖ ముందుంటుందని తెలియజేశారు. ఈ దాడులో ఎక్సైజ్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# నాటుసారా తయారీ బట్టీలు ధ్వంసం

– ముగ్గురు నిందితులు అరెస్ట్



**ఆదోనిటౌన్, జనవరి17, ప్రభాతవార్త;**
ఆదోని పట్టణశివారులోని యల్లమ్మకొండలో నాటుసారాయి తయారు చేస్తున్న నలుగురి నిందితులపై దాడులు చేసి, 30 లీటర్ల నాటుసారాయిని స్వాధీనం చేసుకుని, వెయ్యి లీటర్ల బెల్లం ఊటను ధ్వంసం చేసినట్లు వన్‌టౌన్ సీఐ శ్రీరామ్ శుక్రవారం తెలిపారు. పోలీసు సిబ్బంది ఉదయం యల్లమ్మకొండలో అక్రమంగా నాటుసారాయి తయారు చేస్తున్నారని సమాచారం రావడంతో వెళ్లి దాడులు చేశామన్నారు. ఇందులో నలుగురు వ్యక్తులైన బోయ సురేష్, సంగ్రామ్ హబీబ్‌బాషా, బోయ అనిత, బోయ వెంకటేష్‌లుగా గుర్తించామన్నారు. బోయ వెంకటేష్ పరారయ్యాడన్నారు. మిగిలిన ముగ్గురు నిందితులను అదుపులోకి తీసుకున్నట్లు చెప్పారు. వారి వద్ద నుంచి 30 లీటర్ల నాటుసారాయిని, హీరో కంపెనీకి చెందిన డూయెట్ స్కూటీని స్వాధీనం చేసుకున్నామన్నారు. ఐదు ప్లాస్టిక్ డ్రమ్ముల్లో సుమారు వెయ్యి లీటర్ల బెల్లం ఊటను పారబోసి డ్రమ్ములను, బట్టీలను ధ్వంసం చేసి కేసు నమోదు చేశామన్నారు. పారిపోయిన వ్యక్తిని గాలిస్తున్నట్లు చెప్పారు. అరెస్టు కాబడిన వారిని రిమాండ్‌కు తరలిస్తున్నట్లు చెప్పారు. ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే అలాంటి వారిపై కేసులు నమోదు చేసి జైలుకు తరలిస్తామని హెచ్చరించారు.

# రోడ్డు బద్రతా మాసోత్సవాలపై సమావేశం



**శ్రీశైలంప్రాజెక్టు, జనవరి17,ప్రభాతవార్త**
రోడ్డు బద్రతా మాసోత్స వాలలో భాగంగా శుక్రవారం నాడు శ్రీశైలంలో ఆత్మకూరు మోటర్ వెకిల్ ఇన్స్‌పేక్టర్ ఎ.సత్యానారయణారెడ్డి శ్రీశైలంలో వాహనాదా రులకు సమావేశం నిర్వహిం చారు.ఈ సందర్భంగా ఎం.వి.ఐ మాట్లాడుతూ జీపులకు,కార్లకు,ఆటోలకు సంబందించిన నకలు కాఫీలను తప్పకుండా ఉంచుకోవాలని తెలిపారు.వాహన ప్రయాణంలో డ్రైవర్లు తప్పకుండా నియమ నిబంధనలు పాటించాలని చెప్పారు.అదే విధంగా డ్రైవర్లు ఎట్టి పరిస్థితులలో మద్యం సేవించి వాహనం నడపకూడదని అన్నారు.ప్రయాణికులతో మర్యాద పూర్వకంగా మెలగాలని అన్నారు.వాహన వేగం మించి నడపకూడదని,వేగం కన్నా,ప్రాణం మిన్న అనే నినాదంను డ్రైవర్లు ఆవగాహన కలిగిఉండాలని సూచించారు.వాహనంలో సామార్ధ్యంకు మించి ప్రయాణికులను తీసుకుపోకుడదని చెప్పారు.డ్రైవర్లు క్రమశిక్షణ కలిగి వాహనం నడపాలని తెలిపారు.నిబందనలు అనుసరించకుండా ఉంటే చర్యలను తీసుకోవడం జరుగుతుందని అన్నారు.